# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకల దృశ్య మాలిక











## పదవులు ముఖ్యం కాదు..

9వ పేజీ తరువాయి ..

ఉన్నాయి. ఉన్న 39 ఎకరాలు ఎవరు ఆధీనంలో ఉన్నది దాని పూర్తిస్థాయిలో సమాచారం సేకరించుకోవాలని అంతేగాని పదవులు పొందాము పదవులు అనుభవిద్దామని నాయకులు ఆ ఉద్దేశంతో ఉండరాదని అన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వారి గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రాజకీయాల్లో ఉన్నాము పదవులు పొందాము అనుభవించాం అనుకున్న వాళ్లు ఇక్కడతో ఆగిపోవాలని ప్రజలకు సేవ చేయాలని అన్న ఆలోచనతో ఉన్నవారు మాత్రమే తనతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలకు సైకిలను పంపిణీ చేశారు. ఎంపీపీ రాజాన శేషు, దేవాదాయ శాఖ అధికారి, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు కర్రీ ఝాన్సీ,ఊటకూటి రమేష్ నాయుడు కొటారు శ్రీనివాసరావు, లాలం సోమ నాయుడు, లవుడు లోవరాజు, గుర్రప్ప సత్రం పాలకవర్గ సభ్యులు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశం మరువదు

గాజువాక,జనవరి 26 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పేర్కొన్నారు. పెదగంట్యాడ జంక్షన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షులు పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపొందిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి రావడంతో భారత్ సర్వసత్తాక, సార్వభౌమ, లౌకిక, ఘనతంత్ర దేశంగా అవతరించిందని తెలిపారు. సొంత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏళ్లు పూర్తై, నేడు 77వ గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. గోందేశీ మహేశ్వరరెడ్డి, మార్దుపూడి పరదేశి, గోందేశీ వెంకటరమణ రెడ్డి, సంపగి ఈశ్వర్‌రావు, గోందేశీ శ్రీనివాస్ రెడ్డి, గేదల మధుసూదన్ రెడ్డి, వాసా అప్పలరెడ్డి, గోందేశీ ప్రకాష్, ధర్మపురి చక్రి, నంభాల రాము, ములకలపల్లి వెంకటేష్, పిట్టా నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సాధనలో..

9వ పేజీ తరువాయి ..

పశుసంవర్ధక శాఖ, సూపర్ సిక్స్ దీపం పథకం 2, ధాన్యం కొనుగోలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు, హౌసింగ్, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి విద్య, గిరిజన సంక్షేమ శాఖ. విద్య, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడి ఎస్, గ్రామపంచాయతీ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ప్రజా రవాణా శాఖ, జిల్లా ప్రజా పరిషత్, రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, పరిశ్రమల శాఖ, స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు, మెరుగైన సమాచార వ్యవస్థ, అటవీ శాఖ, పర్యాటక అభివృద్ధి, జాతీయ రహదారులు, రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, ప్రజా సమస్యల పరిష్కారం వేదిక, పాడేరు ఐ టీ డి ఎ ద్వారా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, శాంతి భద్రతలు, జాతీయ ఓటర్ల దినోత్సవం, పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వ సేవలు మరింత చేరువగా అందించేందుకు 12 మండలాలతో పోలవరం కొత్త జిల్లా ఏర్పాటు, జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు ఇంచార్జ్ డిఎఫ్వో కె. ఉమా మహేశ్వరి, ఇంచార్జ్ డిఆర్వో అంబేద్కర్, ఇంచార్జ్ ఆర్ డివో ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు, రాష్ట్ర సాంస్కృతిక, జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ గ్రామానికి జాతీయస్థాయిలో రెండోసారి గుర్తింపు..

9వ పేజీ తరువాయి ..

రాజధాని ఢిల్లీకి ఆహ్వానించిన విషయం తెలిసినదే.! ఈ మేరకు సర్పంచ్ రెడ్డి వరహాలు, భార్య లక్ష్మి కుటుంబ సభ్యులు రిపబ్లిక్ డే సందర్భంగా దేశంలో పంచాయతి శాఖ ద్వారా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన గ్రామ సర్పంచ్ లను ఘనంగా సన్మానించింది. ఈ మేరకు సర్పంచ్ రెడ్డి వరహాలు, భార్య లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నరసింహ రాజు లను కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ఎస్పీ సింగ్ బాగాల్ చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం సీల్డ్ అందజేసి ప్రోత్సహించారు. న్యాయం పూడి పంచాయతీకి గతంలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా కోటి రూపాయలు అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా సత్కరించిన విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ మేరకు రెండో సారీ ఇటువంటి అవకాశం రాష్ట్ర ప్రభుత్వం నుంచి దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని వరహాలు అన్నారు. న్యాయం పూడి పంచాయతీకి ఇటువంటి గొప్ప అవకాశం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులకు కృతజ్ఞతలు చెబుతూ గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

## అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

9వ పేజీ తరువాయి ..

చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ ఎనిమిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ లక్ష్యాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మోలిక వసతుల అభివృద్ధి, శాఖాపరమైన కార్యకలాలను మేళవిస్తూ వీఎంఆర్డీఏ, దీపం పథకం ఫలాలను వివరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ విభాగం, నా ఆరోగ్యం నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, మన ఇల్లు.. మన గౌరవం పేరుతో గృహ నిర్మాణ శాఖ, ఐటీ కంపెనీల రాక... కేటాయింపులను వివరిస్తూ ఏపీఐఐసీ, మహిళా సాధికారతను ప్రతిబింబిస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్య విలువలతో అభివృద్ధి.. సమగ్రాభివృద్ధి నినాదంతో సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖలు శకటాలను ప్రదర్శించాయి. ఉత్తమ సేవలందించిన 498 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, డిప్యూటీ కలెక్టర్లు ఎస్.డి. అనిత, బి.వి. రమణ, జీవీఎంసీ అదనపు కమిషనర్లు రమణ మూర్తి, వర్మ, సీఈ సత్యనారాయణ రాజు, సీసీపీ ప్రభాకర్, సీఎంవో నరేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కలెక్టర్ నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 35 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది పురస్కారాలు స్వీకరించారు.వేడుకల్లో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, న్యాయ, పోలీసు, రెవెన్యూ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్







విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:

విశాఖ నగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా జివిఎంసి లో అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పని చేస్తున్నామని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను నగర మేయర్ పీలా శ్రీనివాస రావు, డిప్యూటీ మేయర్లు కట్టమూరి సతీష్, దల్లి గోవింద రాజు, అధికారులతో కలసి ఎగుర వేసారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయం ఆవరణలో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, మేయరు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పీలా శ్రీనివాస రావు, డిప్యూటీ మేయర్లు కట్టమూరి సతీష్, దల్లి గోవింద రాజులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సాధనకు కృషి చేసిన నాయకుల సేవలను గుర్తు చేస్తూ వారి అందరికి వందనాలు అర్పించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ 33వ వార్డు కార్పోరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, కార్పోరేటర్లు కందుల నాగరాజు, మాదంశెట్టి చిన్నతల్లి, మహమ్మద్ సాదిక్, బిపిన్ జైన్, జివిఎంసి అదనపు కమీషనర్లు పిఎం.సత్యవేణి, ఎస్.ఎస్.వర్మ, డి.వి.రమణ మూర్తి, పి.నల్లనయ్య, ప్రధాన ఇంజినీరు పి.వి.సత్యనారాయణ రాజు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, జోనల్ కమీషనర్లు, ఇంజినీర్లు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు, పలు బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మిన్నంటిన గణతంత్ర వేడుకలు



గోపాలపట్నం, జనవరి 26ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహం, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. దేవస్థాన పరిపాలన భవనం ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ ,ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఆమె గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ఈ వేడుకలకు స్వామివారి సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విశేషంగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. విద్యార్థులు పలికిన దేశభక్తి నినాదాలు ప్రాంగణాన్ని దేశస్ఫూర్తితో నింపాయి. జెండా వందనం అనంతరం డిప్యూటీ ఈఓ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి సింగం రాధ. మాట్లాడుతూ, ఈ రోజు మన భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన రోజు. 1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశం సంపూర్ణ గణతంత్ర దేశంగా అవతరించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి మన రాజ్యాంగమే పునాది. మనకు స్వేచ్ఛ లభించడానికి అనేక మహనీయులు తమ ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ మనం దేశం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలి. పౌరులుగా మన కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వర్తించాలి. విద్యార్థులారా... మీరు దేశ భవిష్యత్తు. క్రమశిక్షణ, దేశభక్తి, నీతి, నిజాయితీ వంటి విలువలను అలవర్చుకోండి. మంచి విద్యతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోండి. 'దేశం ముందు -- మనం తర్వాత' అనే భావనతో జీవిస్తే భారతదేశం మరింత గొప్ప దేశంగా ఎదుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నావల్ బేస్‌లో వైభవంగా గణతంత్ర దినోత్సవం

విశాఖపట్నం, జనవరి 26ప్రభాతవార్త



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, తూర్పు నావల్ కమాండ్‌లోని ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, తూర్పు నావల్ కమాండ్‌లోని 500 మందికి పైగా సిబ్బందితో కూడిన ఆకట్టుకునే ఉత్సవ కవాతును సమీక్షించారు. కవాతును ఉద్దేశించి, కమాండర్-ఇన్-చీఫ్ అందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మరియు కవాతులో ఉన్న పురుషులు మరియు మహిళలను వారి తెలివైన టర్నౌట్, పదునైన డ్రిల్ మరియు వృత్తి నైపుణ్యం యొక్క ఆదర్శప్రాయమైన ప్రమాణాలకు ప్రశంసించారు. నిరంతర కార్యాచరణ టెంపోను మరియు పోరాట సంసిద్ధతపై పదునైన దృష్టిని కొనసాగించినందుకు తూర్పు నావల్ కమాండ్?ను ప్రశంసిస్తూ, గత సంవత్సరంలో ద్వైపాక్షిక/బహుపాక్షిక వ్యాయామాలు మరియు నాణ= కార్యకలాపాలలో కమాండ్ విస్తృతంగా పాల్గొన్నట్లు హైలైట్ చేసింది. ఇటీవల ఆరు యుద్ధనౌకల చేరికను కూడా ఆయన గుర్తించారు మరియు తారాగిరి మరియు అంజదీప్?లను త్వరలో కమాండ్‌లో నియమించబోతున్నారని, ఇది నావల్ యొక్క కార్యాచరణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని తెలియజేశారు. ఈ ఫిబ్రవరిలో విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష / మిలన్ / ఐఓఎన్ఎస్ కాన్క్లేవ్ ఆఫ్ చీఫ్స్ 2026తో సహా రాబోయే ప్రధాన సముద్ర కార్యక్రమాలను హైలైట్ చేస్తూ, ఈ కార్యక్రమాలు గౌరవనీయ ప్రధానమంత్రి మహాసాగర్ దార్శనికతను ప్రదర్శిస్తాయని ఆయన పేర్కొన్నారు. భారత నౌకాదళం మరియు భారతదేశాన్ని ప్రపంచానికి ప్రదర్శించడానికి తమ ఉత్తమ ప్రయత్నాలను ప్రదర్శించాలని తూర్పు నౌకాదళ కమాండ్‌లోని పురుషులు మరియు మహిళలకు పిలుపునిస్తూ, తూర్పు నౌకాదళ కమాండ్ యొక్క స్ఫూర్తి మరియు కార్యాచరణ సంసిద్ధతకు ఈ కవాతు నిదర్శనంగా నిలిచింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



అగనంపూడి, ప్రభాతవార్త

జీవీఎంసీ అగనంపూడి జోనల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అగనంపూడి జోనల్ కమి షనర్ మనిషా త్రిపాఠి జాతీయ పతాకం అవిష్కరించి. అనం తరం మాట్లాడుతూ ఎంతమంది మహానుభావులు పోరాటం చేసి భారతదేశానికి స్వతంత్రం సాధించితిరి భారతదేశం ఏ విధంగా నడపాలి అనేది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం అమలు దినోత్సవం అని జోలల్లో ఉన్న కార్పొరేటర్లు కూటమి నాయకులు సమిష్టిగా అగనంపూడి జోనల్ ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. 85,78 వార్డు కార్పొరేటర్లు బి.గంగారం, ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన అగనంపూడి జోన్ జీవిఎంసీకే ఆదర్శంగా అభివృద్ధి అభివృద్ధి చేయుటలో మా వంతు సహకార చేస్తామని అన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ జోనల్ కమిషనర్ మనిషా త్రిపాఠి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డ్ కుటమి నాయకులు కర్రి దశేంద్ర, గవర సోమశేఖర్, కోసూరి తాతారావు, నాయకులు విందుల రాజు, నెల్లి శ్రీనివాసరావు, ఉరిటీ మరిడయ్య, తాతాజీ జివిఎంసి స్టాప్ ఆర్పిలు పాల్గొన్నారు.

### అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో...

అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు. ముఖ్యఅతిథిగా సూపర్డెంట్ డాక్టర్ గోపికృష్ణ జండా వందనం చేశారు ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రముఖుల త్యాగఫలమే నేడు మన స్వతంత్రం రాజ్యాంగానికి, రూపకర్తలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

### హైటెక్ ఐటిఐలో..

మంత్రిపాలెం హైటెక్ ఐటిఐలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమముకు నిస్ట్ సంస్థల చైర్ పర్సన్ శ్రీమతి బలుసు వీర్ రాజమ్మ జాతీయ జెండా ఎగరవేసి జెండా వందనం స్వీకరించారు. విద్యార్థులు మార్చ్-పాస్ట్, పరేడ్‌తో అందరిని అలరించారు. నిస్ట్ సంస్థల చైర్ పర్సన్,బలుసు వీర్ రాజమ్మ ఐటిఐ ప్రిన్సిపల్ అక్కిరెడ్డి దుర్గి నాయుడు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త )

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర హోం మంత్రి హోంమంత్రి క్యాంపు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, అధికారులకు మంత్రి అనిత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన హోం మంత్రి అనిత, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పాటుపడాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తుంచుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేసి వారితో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షులు చించెలపు ప్రదీప్, అమలకంటి అబద్ధం, స్థానిక ప్రజాప్రతినిధులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, గోసల శ్రీకాంత్,మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ ,వేంపాడు అప్పలరాజు ,మెరుగు నాగేశ్వరరావు, కాళ్ళ శ్రీనివాసరావు, అధికారులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్ట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

9వ పేజీ తరువాయి ..

ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్"కు అనుగుణంగా పోర్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం పోర్ట్ తన సరుకు రవాణా కార్యకలాపాల్లో కొంత భాగాన్ని శ్రీకాకుళం జిల్లాలోని ములపేట పోర్ట్‌కు తరలించే ప్రక్రియలో ఉందని, అలాగే దుగ్గరాజపట్నంలో నౌకా నిర్మాణ కార్యక్రమంలో కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోందని తెలిపారు. పోర్ట్ పనితీరు గురించి మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో 82 మిలియన్ మెట్రిక్ టన్నులకుపైగా కార్గో నిర్వహించామని, ప్రస్తుత సంవత్సరంలో 90 ఎంఎంటీ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఉన్నామని, తదుపరి సంవత్సరంలో 100 ఎంఎంటీ సాధించే స్థాయికి చేరుకుంటామని తెలిపారు. ఇందుకు ్రాా, దీూ భాగస్వాములు మరియు ఫూా సిబ్బంది అందిస్తున్న సంపూర్ణ సహకారం ప్రధాన కారణమని చెప్పారు. చివరిగా, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సీఐఎస్ఎఫ్ కమాండెంట్, డిప్యూటీ ఛైర్‌పర్సన్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, విభాగాధిపతులు, సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంవత్సరాలుగా నిరంతర సహకారం అందిస్తున్న స్టేక్‌హోల్డర్లు, ట్రేడ్ భాగస్వాములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా వినియోగదారుల కోర్టులో ఘనంగా గణతంత్ర సంబరాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



విశాఖపట్నం నడిబొడ్డున ఉన్న వినియోగదారుల కోర్టులో 77వ ఘన స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా చీఫ్ గెస్ట్ గా హాజరైన వినియోగదారుల కోర్టు అధ్యక్షులు గొరుసు తనుజ మాట్లాడుతూ భారతదేశం సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య ఘనంగా గణతంత్ర రాజ్యాంగ ప్రకటించి 77 సంవత్సరాల అయిందన్నారు ఇప్పుడు మనం వినియోగదారుల హక్కులపై అవగాహ నా తో ఉండాలని, అన్నారు అలాగే హక్కులతో పాటు బాధ్యతలు కూడా తెలుసుకోవాలని తెలిపారు. ఈ వేడుకల్లో వినియోదారులు మండలి ఫోరం- 2 సభ్యులు రమణబాబు హాజరయ్యారు. సీనియర్ న్యాయవాది జిఎం రెడ్డి మాట్లాడుతూ దేశమంతటా ఈ సంవత్సరం ఘనతంత్ర వేడుక లు జరగడం ఒక విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఏవిసిఎన్ఆర్ నాగేశ్వరరావు శ్రీధర్ ఇంకా మహిళా న్యాయవాదులతో పాటు వినియోగదారుల కోర్టు సిబ్బంది భారీగా జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ సంవత్సరం ఒక విశేషం

## ఏయూ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సనపల ఈశ్వరరావు

మాధవధార, జనవరి 26, ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్సిటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్ పాల్గొని జెండా వందనం చేశారు. అనంతరం ఏయూలో పలువురు ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులను వీసీ అందజేశారు. వీరిలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఏ -4 సెక్షన్ సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సనపల ఈశ్వరరావుకు ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మరో 11 మందికి వీసీ రాజశేఖర్ బెస్ట్ ఎంప్లాయి అవార్డ్ అందజేసి అభినంచారు.

## జీవీఎంసీ నార్త్ జోన్ జోనల్ కమీషనర్‌కు ఉత్తమ పురస్కారం

మాధవధార, జనవరి 26, ప్రభాతవార్త



జీవీఎంసీ నార్త్ జోన్ జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముకు ఉత్తమ పురస్కారం లభించింది. విశాఖ పోలీస్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఈ ఉత్తమ పురస్కారంను కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జీవీఎంసీ కమీషనర్ కేతాన్ గార్గ్ కలిసి బొడ్డేపల్లి రాముకు అందజేశారు. నార్త్ జోన్ పరిధిలో ఆయన చేసిన "ఫ్రై డే డ్రై డే", సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్య పనుల పరిశీలన, అన్న కాంటీన్ ఆకస్మిక తనిఖీలు వంటివి చేసి విశేష సేవలు అందించినందుకు గాను ఆయనకు ఉత్తమ పురస్కారం అందజేశారు. ఆయన నార్త్ జోన్ జోనల్ కమిషనర్‌గా,వెస్ట్ జోన్ ఇంచార్జ్ జోనల్ కమీషనర్‌గా ఉన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉప రవాణా కమీషనర్‌కు కలెక్టర్ చేతులు మీదుగా పురస్కారం

మాధవధార, జనవరి 26, ప్రభాతవార్త



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా నగరంలో గల పోలీస్ బ్యారాక్స్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పాల్గొని మువ్వన్నెల జెండా ఎగురు వేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రహదారి భద్రత వారోత్సవాలలో ప్రజలకు అవగాహనా కల్పించి ప్రమాదాల నివారణకు విశేష కృషి చేసిన ఉప రవాణా కమీషనర్‌కు ఆర్‌సి హెచ్ శ్రీనివాస్‌కు కలెక్టర్ హరింద్ర ప్రసాద్ చేతులు మీదుగా ఉత్తమ పురస్కారం అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారుల చేతులు మీదుగా పురస్కారం అందుకున్న ఉప రవాణా కమీషనర్‌కు ఆర్‌సిహెచ్ శ్రీనివాస్‌కు రవాణాశాఖ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. పురస్కారం అందజేసిన వారిలో జీవీఎంసీ కమీషనర్ కేతాన్‌గార్గ్, విశాఖ సిపి శంకబ్రత బాగ్చి ఉన్నారు.

## తుంగలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని తుంగలం ప్రాథమిక పాఠశాలలో, మహాత్మాగాంధీ విగ్రహం వద్ద, సువర్ణ శ్రీనివాస్‌అపార్ట్మెంట్ వద్ద అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సేవా సంఘం వద్ద సోమవారం జాతీయ పతాకవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలోవార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు అవగాహన చేసుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, స్థానికులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణి



ఆనందపురం, జనవరి 26, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని శిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకుల సందర్భంగా మాజీ సర్పంచ్ బూర్లె వెంకటరమణ క్రీడా దుస్తులు పంపిణి చేసారు. అయన మాట్లాడుతూ ఇటీవల పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో 14 మంది, జాతీయస్థాయి పోటీలలో ఇద్దరు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటి పతకాలు సాధించారని చెప్పారు. ఈ మేరకు వారిని ప్రోత్సహించాలని సొంత నిధులతో క్రీడా దుస్తులు పంపిణీ చేసామని అన్నారు. స్కూల్ చైర్మన్ కోరాడ గౌరి, బోని అప్పలనాయుడు పాఠశాల విద్యార్థులకు పెన్నులు పంపిణి చేసారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యారాలు జి.శారద, పీడీ సత్యం, సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ గుసిడి అప్పలరాజు, వైస్ చైర్మన్ పేకేటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సిర్ల రామునాయుడు, బూర్లె పైడినాయుడు పాల్గొన్నారు.

## దేశ సేవలో మహనీయులు పాత్ర మరువలేనిది

గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్డులోని బాపూజీ కోలనీ, భానోజీతోట,సంజీవ కోలనీ ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన వేడుకలకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ సేవలో మహనీయుల పాత్రను తెలియజేసి,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు,ఇంచార్జి బైపిల్లి గాంధీ,జగదీష్, సీతారాం,భాస్కరరావు,లోకనాథం ఆయా కోలనీల పెద్దలు,కూటమి నాయకులు,మహిళలు,సచివాలయాల సిబ్బంది,పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం సమానత్వం..స్వేచ్ఛ..హక్కులతో పాటు బాధ్యతలను నేర్పుతుంది

గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు పరిధిలోని అక్కిరెడ్డిపాలెం, మింది జడ్ పి హెచ్ఎస్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ "భారత రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, హక్కులు మాత్రమే కాదు బాధ్యతలను కూడా నేర్పుతుంది. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి. విద్యే మన ఆయుధం, దేశ సేవే మన లక్ష్యం" అని పేర్కొన్నారు. దేశభక్తి, నైతిక విలువలు, సమాజ సేవా భావన విద్యార్థుల జీవితంలో ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాజువాకలో గణంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

గాజువాక, జనవరి 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డు వుడా కాలనీ కూడలిలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు జెండా ఆవిష్కరించి, జెండాకి వందనం చేసారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 సంవత్సరం జనవరి 26వ తేదీన అమల్లోకి వచ్చిందని అన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జనవరి 26ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబుకు అవార్డు ప్రధానం

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) డైరెక్టర్ డా.కే.రాంబాబుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అవార్డును అందజేశారు. సోమవారం పోలీస్ బెరాక్స్ గ్రౌండ్స్‌లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందుకున్నారు. విమ్స్ ఆస్పత్రి ద్వారా నిరుపేద రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నందుకుగాను ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## ప్రేమ సమాజంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం జనవరి 26, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆవరణలో ప్రేమ సమాజం అనుబంధ విద్యాసంస్థలు ప్రేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రేమసమాజం అధ్యక్షులు మట్టపల్లి హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని సమర్పించిన తర్వాత గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. ప్రేమ సమాజం ఉపాధ్యక్షులు కె నరసింహమూర్తి, కార్యదర్శి వి మోహనరావు, కోశాధికారి ఎంవివి కే గుప్తా, కరస్పాండెంట్ కే జగదీశ్వరరావు విద్యా కమిటీ సభ్యులు డాక్టర్ అనుపమ, బాపారావు, భాస్కరరావు, జగన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రామలక్ష్మి, ఉపాధ్యాయులు, ప్రేమ సమాజం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువల పరిరక్షణే న్యాయ విద్యార్థుల లక్ష్యం కావాలి : కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి

## ఎన్.బి.ఎం. న్యాయ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగరంలోని ఎన్.బి.ఎం. లా కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడు కలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ "దేశానికి రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత న్యాయ విద్యార్థులపై ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం మన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుచేస్తుందని అన్నారు. సమాజానికి న్యాయం అందించే న్యాయ వాదులుగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ న్యాయ వృత్తిలో నైతిక విలువలు, సామాజిక బాధ్యత ఎంతో కీలకమని, రాజ్యాంగ స్ఫూర్తితో సేవా భావం కలిగి పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు జాతీయ గీతం ఆలపించడంతో పాటు దేశభక్తి గీతాలు పాడారు. అధ్యాపకులు విశ్వనాథం,శ్రీలక్ష్మి, గాయత్రి, కళాశాల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వార్డులో గల స్వతంత్ర సమరయోధుల విగ్రహాలకి వార్డు నాయకులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ దుకాణంపై టాస్క్‌ఫోర్స్ దాడి - 90 మద్యం సీసాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గణతంత్ర దినోత్సవం రోజున పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్ షెడ్ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న 90 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కరరావు తెలిపారు. అనుమతి లేకుండా మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం అందడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, అక్రమ బెల్ట్ షాప్ బయటపడినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నడుపూరులో 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డ్ నడుపూరు శ్రీ పైడిమాంబ సమైక్యత సంక్షేమ సంఘం చైర్మన్లు మంత్రి శంకరనారాయణ, ములంపాక అచ్చంనాయుడు ఆధ్వర్యంలో 77వ రిపబ్లిక్ డే ఉత్సవాల సోమవారం ఘనంగా జరిగాయి. శ్రీ పైడిమాంబ కమిటీ సభ్యులు , గ్రామ పురజనులు , పెద్దలు , పిల్లలు, పెద్ద సంఖ్యలో పాల్గొని , కార్యక్రమం ను విజయవంతం చేశారు , ఈ కార్యక్రమంలో ఉక్కు మాజీ ఉద్యోగి ఐఎన్‌టీయు సీ సీనియర్ నాయకులు, శనివాడ హరిబాబు చేతుల మీదుగా జండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాటికొండ జగదీష్, మంత్రి గోపి, బెల్లాల పెంటబాబు, ములంపాక బాబూరావు ,బొడ్డు కృష్ణ , తలారి నాగేశ్వరరావు , ఇందల దేముడు, పైడిమాంబ ఆలయ అర్చకులు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు



ఉత్తర్‌ప్రదేశ్‌లో పట్టుకుని విశాఖకు తరలింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2014లో నమోదైన పోక్సో కేసులో పరారీలో ఉన్న నిందితుడు గోద్వాలి నగర్, బలరాంపూర్ జిల్లా, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మొహమ్మద్ శాల్మన్ ఖాన్ (27)ను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి వివరాలను తెలియ జేశారు. ఈ కేసులో 2014లోనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, అనంతరం కండిషనల్ బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే, బెయిల్‌పై విడుదలైనప్పటి నుంచి కోర్టుకు హాజరుకాకుండా పరారీలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి నాన్‌బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బిడబ్ల్యూ) జారీ చేశారు. అయినప్పటికీ నిందితుడు హాజరు కాకపోవడంతో, ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి పైడి మంగ కుమారి నిందితుడిపై ప్రోక్లమేషన్ వారెంట్ జారీ చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి, డీసీపీ- సి. హెచ్. విజయ్ మణికాంత చందోలు ఆదేశాల మేరకు,ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ లక్ష్మణమూర్తి పర్యవేక్షణలో టూ టౌన్ సీఐ వి.వి.సి.ఎం. ఎర్రం నాయుడు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తర్‌పదేశ్‌కు పంపించారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడి ఆచూకీ గుర్తించిన ప్రత్యేక బృందం, బలరాంపూర్‌లో అతడిని అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్ ద్వారా విశాఖపట్నానికి తరలించింది. తదుపరి నిందితుడిని సంబంధిత కోర్టులో హాజరుపరచనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టుకున్న ప్రత్యేక బృందాన్ని, ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన టూ టౌన్ సీఐ వి.వి.సి.ఎం. ఎర్రం నాయుడు, అలాగే ఏఎస్ఐ ఎ.వి. సాయిరాం, పీసీ వి.రవికిరణ్లను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో 87వ వార్డులో ఘనంగా గణతంత్ర వేడుకలు

గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 87 వార్డు పరిధి కణితి కోలనీ కళింగ వీధి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు వార్డ్ వైకాపా అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ తో కలిసి వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ 26 తేదీ జనవరి 1950 మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత గణతంత్ర దేశంగా మారిందని అన్నారు. మన రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయాన్ని ప్రసాదించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాపురం ప్రధాన రహదారిపై ప్రమాదకర పరిస్థితి

గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త



జీవీఎంసీ వెస్ట్ జోన్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ప్రధాన రహదారి వద్ద ప్రధాన పైపులైన్‌కు కన్నం పెట్టిన అధికారులు, రోడ్డు మరమ్మతులు పూర్తి చేయకుండా బురదగా వదిలేశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ జారిపడే పరిస్థితి ఏర్పడింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్డును సరిచేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా కేంద్ర కారాగారంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త



విశాఖ కేంద్ర కారాగారంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. దేశభక్తిని చాటి చెప్పేలా, అత్యంత క్రమశిక్షణతో జైలు శాఖ సిబ్బంది ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక వాహనంలో జైలు శాఖ సిబ్బంది నుంచి కవాతులో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి ప్రసంగించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మక రాష్ట్రపతి, జిల్లా కలెక్టర్ అవార్డులు పొందిన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల అధికారులు డిఐ జి రవి కిరణ్, పర్యవేక్షణ అధికారి మహేష్ బాబుతో పాటు జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 9వ వార్డు పెదగదిలి పాఠశాలలో అదేవిధంగా సింహగిరి కాలనీ సంఘం ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గోవింద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాదరు బాలరాజు, బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వర్రావు, రాయి అప్పాజీ పాల్గొన్నారు.

## తాగునీటి కుళాయిలు పనులు ప్రారంభం



ఆనందపురం, జనవరి 26, ప్రభాతవార్త:

మండలంలో బంటుపల్లి పంచాయతీ శివారు తాతయ్య కల్లాలు వద్ద తాగు నీటి కుళాయిలు పనులను సోమవారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.2 లక్షలను కేటాయించారు. సుమారు 40 ఇళ్లకు కుళాయిలు వేసి త్రాగునీటిని అందించనున్నారు. కార్యదర్శి షేక్ షమ్ము, స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాం బాబు, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు, బంటుపల్లి గోవిందరావు, కోన శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్లు చందక అప్పలరాజు, కొణితల సంతోష్‌కుమార్, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు -ఐటీ కోర్ పీసీ శివకృష్ణకు ప్రశంసా పత్రం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విశాఖ పోలీస్ శాఖలో విశేష సేవలందించిన ఐటీ కోర్ కానిస్టేబుల్ ఎస్. శివకృష్ణని ప్రభుత్వం ప్రశంసపత్రం పురస్కారంతో గౌరవించింది. సోమవారం పోలీస్ బ్యారెక్స్‌లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఐటీ కోర్ టీంలో శివకృష్ణ నిరంతర కృషి ద్వారా సమర్థవంతమైన సేవను అందించినందుకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. శివకృష్ణ తమ ఐటీ కోర్ టీమ్‌లో తన ప్రతిభ, నిబద్ధతతో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. శివకృష్ణ మాట్లాడుతూ ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. పోలీస్‌శాఖలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ సేవలు అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణతంత్ర దినోత్సవం



ఆనందపురం, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ జెండాను వైద్యాధికారి డాక్టర్ షబీనా భాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం పొందడం ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో పొందుపరచడం వలనే నేడు అందరికీ ప్రభుత్వాలు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు, ఆరోగ్యపర్య వేక్షకురాలు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు

ఆనందపురం, జనవరి 26, ప్రభాతవార్త:



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య పర్యవేక్షకుడు కృష్ణమోహన్ రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అయన ఉత్తమ వైద్య సేవలు అందించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. ఆయనను వైద్యాధికారులు షబీనా భాను, షహనాజ్, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## 'యుఫోరియా' అందరూ చూడాల్సిన సినిమా ..మిస్ కావద్దు.. నటి భూమిక



విశాఖపట్నం, జనవరి 26 ప్రభాతవాస్త

'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్ర మిది. ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. విశాఖపట్నంలోని ఒక హోటల్లో మీడియా సమావేశం నిరవహించారు యూనిట్... దర్శకుడు గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. "యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవు తారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం అని చెప్పారు. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది.

## విశాఖలో యువకుడి దారుణ హత్య..!

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం -మద్యం సీసాలతో కిరాతకంగా పొడిచిన నిందితులు..! -పాత కక్షలే కారణమని భావిస్తున్న పోలీసులు?

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. శివారు ప్రాంతంలో యువకుడి దారుణ హత్య కలకలం రేపింది. ఈ ఘటన మేఘాద్రి గెడ్డ సమీపంలో చోటు చేసుకుంది. నిందితులు యువకుడిని మద్యం సీసాలతో కిరాతకంగా పొడిచి, ముఖాన్ని ఛిద్రం చేసి పరారయ్యారు. ఆదివారం రాత్రి మేఘాద్రి గెడ్డ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనతో విశాఖలో మరోసారి ఉలిక్కిపడింది.. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి చేతిపై ఉన్న టాటూ ఆధారంగా అతడిని పెందుర్తి అప్పలనర్సయ్య కాలనీకి చెందిన గుంటూరు కళ్యాణ్ చక్రవర్తిగా గుర్తించారు. ఈ హత్య కేసులో కీలకంగా భావిస్తున్న మనోజ్ కుమార్, వినోద్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో కళ్యాణ్‌తో కలిసి నిందితులు ఆదివారం పార్టీ చేసుకున్నట్లు వెల్లడైంది. పాత కక్షలే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ సిఐ సతీష్‌కుమార్ నేతృతంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎస్‌బిఐహెచ్‌ఎల్‌సి 2లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏజీఎం కే మల్లికార్జునరావు



విశాఖపట్నం, జనవరి 26 ప్రభాతవార్త

ఎస్‌బిఐ హెచ్.ఎల్.సి 2లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా భాగస్వామ్యమ య్యారు. దేశభక్తిని ఇనుమడింపజేస్తూ కార్యాలయ సిబ్బంది దేశభక్తి గీతాలను ఆలపించారు. ముందుగా ఏజీఎం కే.మల్లికార్జునరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాజీ సైనికు ఉద్యోగులచే గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం సంస్థ ఏర్పాటు చేసిన విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటేషన్, క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సంస్థ చీఫ్ మేనేజర్లు ఆర్.శ్రీనివాసరావు, బసవ శ్రీనివాసరావుతోపాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పాపహోమ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం జనవరి 26 ప్రభాతవార్త



సూర్యబాగ్ పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్ లో గల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపహోమ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎడిసిపి కే.ప్రవీణ్ కుమార్ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. ఆయన పాప హోమ్ బాల బాలికలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపారు. మహనీయుల త్యాగఫలంతోనే గణతంత్ర దినోత్సవం లభించిందన్నారు. త్యాగధనులను, అమరవీరులను, ఎప్పటికీ మరిచిపోకూడదన్నారు. వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. పాపాహోమ్ నిర్వహణ తీరును ప్రశంసించారు. పాప హోం అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వి ఎస్ ప్రకాశరావు, కోశాధికారి రమేష్ చంద్ జైన్, మీడియా ఇంచార్జ్ ఎం.వి రాజశేఖర్ సభ్యులు వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్ ట్రాఫిక్ సర్కిల్ సీఐ వెంకటరావుకు ఉత్తమ పురస్కారం



- జిల్లా కలెక్టర్,సీపీ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విశాఖ పోలీస్ శాఖలో విశేష సేవలందించిన సౌత్ ట్రాఫిక్ సర్కిల్ సీఐ కే.సత్యనారాయణ కు ప్రభుత్వ ప్రశంస పత్రం పురస్కారంతో గౌరవం దక్కింది. సోమవారం పోలీస్ బ్యారెక్స్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సీఐ వెంకటరావు మాట్లాడుతూ ఈ పురస్కర గుర్తింపు తనపై బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. పోలీస్‌శాఖలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ స్థాన ప్రాంగణంలో సోమవారం ఉదయం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. గణతంత్ర దినోత్సవ న్యాయ అధికారులకు సిబ్బందికి వివరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు, లాయర్లు సిబ్బంది తదితరులు ఈ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు.




# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు విజయ కిష్టన్
- ప్రజలను అలరించిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు






**అనకాపల్లి, జనవరి 26 (ప్రభాత వార్త):**
స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు విజయ కిష్టన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్.పి. తుహిన్ తుహిన్ సిన్హా తో కలిసి పోలీసు పెరేడ్ ను పరిశీలించారు. పరేడ్ కమాండరు రిజర్వ్ దళాల ఇనస్పెక్టరు బి.రామకృష్ణ రావు సారథ్యంలో పోలీసు దళాల నుంచి జిల్లా కలెక్టరు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లాలో అభివృద్ధి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రగతి గూర్చి తెలియజేసారు. జిల్లా ప్రగతిని చాటేలా 17 శకటాలను ప్రదర్శించారు. హెడ్ కానిస్టేబుల్ ఎ.ఆదినారాయణ ఆధ్వర్యంలో కె9 యూనిట్ పోలీసు జాగిలాలు ముఖ్య అతిధికి పుష్పగుచ్ఛం అందజేసి, అనంతరం నిర్వహించిన విన్యాసాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పోలీసు, రవాణాశాఖ, సర్వే భూమి రికార్డులు శాఖ, పౌర సరఫరాలు , సంస్థ, తూనికలు కొలతలు, ఆహార భద్రత శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటియాజమాన్య సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ, పరిశ్రమల భద్రత బృందం, అటవీశాఖ, రోడ్లు, భవనాల శాఖ, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ, భూగర్భ, గనులశాఖ, విద్యాశాఖలు వారి శాఖల వారీగా అమలు చేస్తున్న పథకాలను తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటానికి మొదటి బహుమతి, సర్వే, భూమి రికార్డులు శాఖ రెండవ బహుమతి , ప్రాథమిక రంగాలైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధకశాఖ శకటానికి మూడవ బహుమతి అందజేసారు. ఉత్తమ ప్రతిభకనబరిచిన జిల్లా అధికారులు, రెవిన్యూ, పోలీసు , ఇతర శాఖల సిబ్బంది 596 మందికి జిల్లా కలెక్టరు ప్రశంశా పత్రాలు అందజేసారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ కుమార్, ఎ.పి. అర్బన్ ఫైనాన్స్ మౌలికసదుపాయాల సంస్థ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎ.పి. స్టేట్ హౌసింగు కార్పొరేషను చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఎ.పి.గవర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి. రమణ, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు హాజరైనారు

## ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది

- అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం జరగనుంది: హోంమంత్రి అనిత





**నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త**
అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అధికారులతో మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, స్వామివారి వార్షిక కళ్యాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఉన్న ఏకైక ఆలయం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమని మంత్రి గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రోజురోజుకు ఉపమాక ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో (లైటింగ్) సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. కోనేరులో స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తిరుమల తిరుపతి నుండి స్వామివారి లడ్డు ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని, నెలరోజుల పాటు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బుజ్జి ,కొండబాబు, లక్ష్మణరావు ,నూకరాజు ,వెలగా శ్రీనివాసరావు, తాతారావు ,దేవర సత్యనారాయణ ,అమలకంటి అబద్ధం, చించలపు ప్రదీప్ , సుధాకర్, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి శ్రీను, జగదీష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణతంత్రదినోత్సవం.. ఆకట్టుకున్న చిన్నారుల విన్యాసాలు.!



**( నక్కపల్లి, ప్రభాతవార్త)**
మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో సోమవారం గణతంత్రదినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎమ్.ఎస్. జయశ్రీ చేతులమీదుగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.ఎమ్. మాట్లాడుతూ రాజ్యాంగం అమలు, పూర్ణ స్వరాజ్య తీర్మాణం, వంటి అనేక చారిత్రక అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు.తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు గణతంత్ర దినోత్సవం పై రాగయుక్తంగా పద్యాలను విద్యార్థులకు చదివి వినిపించారు. ఉపాధ్యాయురాలు ఎ.వి.ఎల్. ఎన్. కుమారి కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు పలు విషయాలు తెలియజేశారు. కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.ఎస్.ఫాల్గుణరావు,రమేష్ బాబు,వి.పద్మావతి, నాగేశ్వరరావు , పి.డి.అమ్మాజీ లు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



**( నక్కపల్లి/ అడ్డరోడ్డు, ప్రభాతవార్త)**
మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ చెన్న నరసింహమూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 26న రాజ్యాంగ అవతరణ జరిగిందని, రాజ్యాంగ నిర్మాణం వలన ప్రజలు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నారని చట్టానికి లోబడి ఉండడం ద్వారా మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సిలార్ డాక్యుమెంట్ రైటర్లు మురళితోపాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయిషా ప్రతిభా పురస్కారం



**అనకాపల్లి రూరల్ జనవరి 26 : (ప్రభాతవార్త)**
77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా అందుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం జరిగిన జిల్లా గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రతిభా పురస్కారాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అందజేశారు. ఈపురస్కారాన్ని అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయిషా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిభా పురస్కారం రావడం పట్ల ఆమెకు రెవెన్యూ డివిజన్ లో ఉన్న దిగువ స్థాయి అధికారులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 11వ వార్షికోత్సవం



**(ఎస్ రాయవరం జనవరి 26 ప్రభాతవార్త )**
సముద్ర తీర ప్రాంతమైన రేవు పోలవరం గ్రామంలో సోమవారం శిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా 11వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామున నుండి భక్తులు ఆలయంనకు చేరుకొని సాయి బాబాకు పాలాభిషేకం. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. చిన్నారులతో భర్త నాట్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. తప్పిడి గుళ్ళు. భజన బృందాలచే భక్తి గీతాలు తో ఆలయ ప్రాంగణం భక్తి తో మునిగితేలాడారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ సిబ్బంది. శిరిడి సాయి సేవా సమితి సభ్యులు ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన హోం మంత్రి "అనిత".!



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఉద్యోగల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎలమంచిలి ,జనవరి 26, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం సమీపంలో గల గణేష్ మాజీ సైనికు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. గణేష్ మాజీ సైనికు ఉద్యోగుల సంఘం నాయకులు ఎమ్మెల్యే సుందర విజయ్ కుమారును ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశాన్ని కాపాడడానికి సైనికులు సరిహద్దుల్లో పోరాడుతున్నారని వారి పోరాట ఫలితంగానే ఈరోజు దేశంలోని ప్రజలు సురక్షితంగా ఉన్నారని అన్నారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, గణేష్ మాజీ సైనికు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి బుచ్చిరాజు, కొలగాని అప్పారావు, ఈశ్వరరావు, లాలం సోమనాయుడు, నాయుడు, శంకర్రావు, శివ, పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మాకవరపాలెం జనవరి 26 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి. వెంకటరమణ,పోలీస్ స్టేషన్లో ఎస్సై దామోదర్ నాయుడు, మండల పరిషత్తు ఆవరణలో ఎంపీడీవో చాయి సుధా,అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు, ఇమ్మానియేల్ విద్యాసంస్థలో అధినేత కె.జీవన్ రాయ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పాఠశాలలోను జాతీయ పతాకాన్ని ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లో జాతీయ జెండాను ఎగురవేసి, కార్యక్రమంలో పాల్గొన్న హైస్కూల్ విద్యార్థులకు ఎస్సై దామోదర్ నాయుడు పెన్నులు,మిఠాయిలు, పంచారు. ఈసందర్భంగా తాసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు కి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని లిఖించడం జరిగిందన్నారు. ప్రతి అధికారి తన పరిధిలో క్రింద స్థాయి ప్రజలకు సైతం ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవలందించినప్పుడే గణతంత్ర దినోత్సవాన్ని గౌరవించినట్లు అవుతుం దన్నారు. మండల పరిషత్తులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) మండల విద్యాశాఖ అధికారులు అచ్యుతరావు, మూర్తి తదితరులు హాజరయ్యారు

## తహసీల్దార్ వెంకటరమణకు ప్రతిభ పురస్కారం

**మాకవరపాలెం జనవరి 26 ప్రభాతవార్త**




77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని తాసిల్దార్ బి.వెంకట రమణ అందుకున్నారు. మండలంలో పలు రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలోను, ప్రభుత్వ భూములను కాపాడడంలోనూ తాసిల్దార్ వెంకటరమణ తనదైన సరళిలో చేసిన కృషికి గాను కలెక్టర్ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని, పలువురు ప్రశంసిస్తున్నారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

**చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆదేశాల సోమవారం చోడవరం వాసవి యువతకుల ఆధ్వర్యంలో భారత 77వ గణతంత్ర వేడుకలు చోడవరం సమీపంలో గల చుక్కపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్, హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అట్టలు మిఠాయిలు పంపిణీ చేశారు. దినోత్సవ విశిష్టతను వాసవి అధికారులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు కలగర్ల శేషగిరిరావు,క్యాబినెట్ ట్రెజరర్ సత్యవరపు శ్రీనివాసరావు,ఆర్సీ పి రాజు,జెడ్సీ చిన్న రాజలింగం గుప్తా , డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ కొల్లూరు మణికుమార్, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కేతవరపు రామకృష్ణ, సెక్రెటరీ పచ్చిగోళ్ళ నాగేశ్వరరావు, ట్రెజరర్ ఏం హరికుమార్,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ ,వీ కే ఎస్ పి ఇంచార్జి బత్తుల శ్రీనివాస్ , డైరెక్టర్లు, క్లబ్ మెంబర్స్, పెద్దలు, స్కూల్ యాజమాన్యం, వాసవి క్లబ్ మెంబర్స్ వనితా క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త:**



ఏళ్ల తరబడి మన పూర్వీకులు స్వతంత్ర సమరయోధులు సాధించి తెచ్చుకున్న భారత దేశ స్వతంత్రాన్ని పటిష్టపరుచుకుంటూ స్వతంత్ర పాలనకే తయారుచేసిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం చోడవరంలో పలుచోట్ల జరిగిన భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమర యోధుల అసలు ఆశయాలు నెరవేర్చి విధంగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ముఖ్యంగా దేశ భవిష్యత్తు నిర్దేశించే యువత యువకులు ఈ విషయంలో ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం తదితరచోట్ల నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ పతాకాలకు వందనం చేశారు. చోడవరం పట్టణంలో గల వివిధ ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఆనందంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యాలయాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## ఎండోమెంట్ ఈవోకు విశిష్ట అవార్డు

**చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త:**
చోడవరం దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి ఎస్ వి బి సత్యనారాయణమూర్తికి విశిష్ట అవార్డు లభించింది. భారత77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా విశిష్ట అవార్డును అందుకున్నట్టు ఈవో తెలిపారు.శ్రీ స్వామివారి సేవలో తనకు సహకరిస్తున్న వారికి, జిల్లా కలెక్టర్కు, దేవాదాయ శాఖ ఉన్నత అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి జనవరి 26 ప్రభాతవార్త:**



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని అనంతరం స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యుత్తమ విజన్ తో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రం మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ఆరోగ్య పరిరక్షణకై పంచాయతీలలో ఎన్నో సంస్కరణలు తీసుకు వస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పారిశుధ్య నిర్వహణలో రాష్ట్ర నాయకులను ఆదర్శంగా తీసుకుని ఇప్పటికే నియోజకవర్గంలో కాలవల్లో పూడికతీత పనులు తడి పొడి చెత్త వేరు చేయుట ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి భద్రపరచడం అంటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గంలో ప్లాస్టిక్ వేరు చేసే యూనిట్లు రెండు ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటిలో చెత్తను బయట వేయకుండా నిల్వ చేసుకుని స్వచ్ఛరదాలు వచ్చినప్పుడు వారికి ఇచ్చి తమకు కావలసిన వస్తువులను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు కర్రీ ఝాన్సీ, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లవుడు లోవరాజు,గంధం శివ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగ ప్రతిభ పురస్కారాలు అందుకున్న ఉద్యోగులు

**ఎలమంచిలి, జనవరి 26, ప్రభాతవార్త:**





జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా ఎగ్జిక్యూటివ్ అధికారిగా దేవాదాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న టీ సాంబశివరావు ఉత్తమ ఉద్యోగ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.

**ప్రశంసా పత్రాన్ని అందుకున్న విద్యుత్ శాఖ ఏఈ కనకరాజు..**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా ఎలమంచిలి విద్యుత్ శాఖ ఏఈగా విధులు నిర్వహిస్తున్న చెక్క కనకరాజు ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏ ఈ ని సహచర ఉద్యోగులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి రూరల్, జనవరి 26 (ప్రభాత వార్త)**
77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు, దేశ సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. దేశభక్తి నినాదాలు, సౌహార్ద వాతావరణంతో కార్యాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది

## అంది వచ్చిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**అనకాపల్లి జనవరి 26 (ప్రభాతవార్త):**
అంది వచ్చిన ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఉపాధి పొంది కుటుంబాలకు ఆసరాగా నిలవాలని శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు పిలుపునిచ్చారు. అనకాపల్లి,గవరపాలెం, శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవం ఈ నెల 31 న జరుగు సందర్భంగా పార్క్ జంక్షన్ వద్ద వున్నా స్థానిక గౌరీ సేవాసంఘం, మళ్ల జగన్నాథం హాల్ నందు కుమారి బుద్ధ ఉషశ్రీ ఆధ్వర్యంలో సోమవారం నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో మహీంద్రా, అరబిందో, భరత్ బ్యాంకు, అపోలో ఫార్మసీ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, డెక్కన్ కెమికల్స్ లాంటి సుమారు 35 కంపెనీ ల హెచ్. ఆర్ లు పాల్గొని అర్హత కలిగిన యువతీ యువకుల దగ్గర నుండి రెస్యూమ్ లు స్వీకరించారు. సుమారు 350 మంది ఆశావాహులు పాల్గొన్న ఈ కార్యక్రమం ని ఉద్దేశించి శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశలు, విద్యార్థులు పడ్డ శ్రమ సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు వెంటనే ఆఫర్ లెటర్లు ఇవ్వడం అభినందనకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కోశాధికారి కొణతాల నూకమహాలక్ష్మీనాయుడు, ఉత్సవ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి. వి. రమణ, పెంటకోట వెంకట సత్యనారాయణ, సూరిశెట్టి నర్సింగరావు, బుద్ధ సంతోష్, కొణతాల గంగాధర్,గండేపల్లి మురళీ లు పాల్గొన్నారు.

## పద్మ అవార్డులు పొందిన ప్రముఖులకు అనకాపల్లి ఎంపీ హార్థిక శుభాకాంక్షలు



**అనకాపల్లి జనవరి 26: (ప్రభాతవార్త)**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్రప్రభుత్వం కళలు, సాహిత్యం, వైద్యం,సైన్స్ అండ్ టెక్నాలజీ,సామాజిక సేవ,వ్యవసాయం, క్రీడలు తదితర వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి ప్రకటించిన పద్మ అవార్డుల్లో స్థానం సాధించిన ప్రతి ఒక్కరికీ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగువారిలో ప్రపంచ ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు కి పద్మభూషణ్ అవార్డు లభించడం వైద్యరంగానికి దక్కిన విశిష్టమైన గౌరవమని పేర్కొన్నారు. కళారంగంలో విశేష సేవలందించిన ప్రముఖ నటులు రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్ కి పద్మశ్రీ అవార్డులు రావడం తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణమని అన్నారు. 600లకు పైగా అన్నమాచార్యుల వారి కీర్తనలకు సంగీతాన్ని అందించి అన్నమాచార్యుల వాణిని జనబాహుళ్యానికి చేరువ చేసిన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ కి పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో సంతోషకరమని ఎంపీ పేర్కొన్నారు.వీరితో పాటు వివిధ రంగాల్లో పద్మవిభూషణ్,పద్మభూషణ్,పద్మశ్రీ అవార్డులు పొందిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## టైలర్స్ సొసైటీ కమ్యూనిటీ భవనానికి స్థలం మంజూరు

**ఎలమంచిలి జనవరి 26, ప్రభాతవార్త**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం యలమంచిలి టైలర్స్ సొసైటీ కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించి వారికి పట్టాను చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి సొసైటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూ నలభై సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నామని, ఇన్నాళ్లకు మా కల సాకారం అయిందని అన్నారు.

ong-6_ong-6.qxd 1/27/2026 12:50 AM Page 1






## ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- గణతంత్ర వేడుకల్లో:దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి

**ముంచంగి పుట్టు జనవరి 26 (ప్రభాతవార్త):**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ కేంద్రంలో దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ నిర్వహించిన అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజలకు స్వతంత్ర్య ఫలాలు అందించడమే ఓటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు సలహాలతో పాటు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ భాస్కర్, టీడీపీ నాయకులు చవిటియ గోపాలం, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో 10 మందికి ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలు వీరే

**రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త**



77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో రాజవొమ్మంగి మండలం నుండి 10 మంది ఉత్తమ పురస్కారాలను జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ చేతులు మీదుగా అందుకున్నారు. రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఏ. పి. ఆర్ ప్రాథమికోన్నత ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ నుండి కానిస్టేబుల్ బాలాజీ, జడ్డంగి పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కాని స్టేబుల్ గోవిందరాజులు, యం. ఇ. ఓ. కార్యాలయం సి. ఓ. సుజాత, చికిలింత పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి, లోదొడ్డి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, చెరుకుంపాలెం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సోమలింగం, మండల పరిషత్ కార్యాలయ కంప్యూ టర్ ఆపరేటర్ కె. మనోహర్ ఉత్తమ సేవా పురస్కారాలను అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య , ఓ ఎస్. డి. పంకజ్ కుమార్ మీనా, జిల్లా పంచాయితీ అధికారి కె. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## బాలల హక్కుల సాధనే భారత రాజ్యాంగం

**అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త :**

బాలల హక్కుల సాధనే భారత రాజ్యాంగం అని గిరి బాల నేస్తం జిల్లా కన్వీనర్ జయ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో గిరి బాల నేస్తం ఆధ్వర్యంలో ఆసరా చారిటబుల్ సొసైటీ వారి సహకారంతో నడుస్తున్న 14 క్రియేటివ్ లెర్నింగ్ సెంటర్లో అలాగే గిరి బాల నేస్తం క్లబ్బులు ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి వి జయ మాట్లాడుతూ బాలల హక్కుల సాధనే భారత రాజ్యాంగం లక్ష్యం అని అన్నారు. రాజ్యాంగం నేటి బాలల్లో చిన్నపుడు నుంచే రాజ్యాంగ విలువలు పెంపొందించడానికి ప్రజలంతా ఒక్కటే అనే భావన కల్పించడానికి అందరూ కృషి చేయాలి అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ర్యాలీలు, జెండా ఎగరవేయడం, పిల్లలతో వేషధారణలో, ఆటలు క్విజ్ పోటీలు నిర్వహించి గ్రామస్తులతో బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామాల్లో క్రియేటివ్ లెర్నింగ్ టీచర్స్ పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూనవరం, జనవరి 26, ప్రభాతవార్త:**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలవరం జిల్లా కూనవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల యందు, సచివాలయాల నందు, గ్రామ పంచాయతీల నందు, వివిధ కూడళ్లలో పతాకావిష్కరణలు జరిగాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ధర్మేంద్ర, మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఆశీర్వాదం, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ రామచంద్ర రావు, మాంటిస్సోరి విద్యాసంస్థల నందు ప్రిన్సిపాల్ విక్కీ సింగ్, విజయ సాధన విద్యాసంస్థల నందు ప్రిన్సిపాల్ రజనీకుమారి, కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రుల నందు సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ బాబు, స్థానిక సిహెచ్సి నందు డాక్టర్ రాజీవ్, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సెక్రటరీ మోహిద్దీన్ తదితరులు పతాకావిష్కరణలు చేశారు. అలాగే ఈ ఏడాది ఉత్తమ సేవలందించిన కూనవరం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో పిట్టా వెంకన్న, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ మేఘనలకు అవార్డులు రావడం జరిగింది.

## ఏకలవ్య విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త**



విద్యాలయాల్లో పాటించాల్సిన నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి హెచ్చరించారు. రాజవొమ్మంగి మండలకేంద్రంలోని పలు పాఠశాలలను ఆదివారం రాత్రి ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఏకలవ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలను తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులు తింటున్న ఆహార పదార్థాలు చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఈరోజు పెట్టాల్సిన మెనూ ప్రకారం చికెన్ ఎక్కడా కనిపించక పోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. దీనిపై స్పందించిన ఆమె కలెక్టర్, పీవో కు సమస్యను ఫోన్ లో వివరించారు. అయినా కూడా ఇక్కడ పరిస్థితులు మారకపోతే రాష్ట్ర స్థాయి యంత్రాంగందృష్టిలో పెట్టనున్నట్లు పేర్కొన్నారు.

## డా. పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**ఏటపాక : జనవరి 26, ప్రభాతవార్త**



మండల పరిధిలోని లక్ష్మి దేవిపల్లి గ్రామంలో గల డా. పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ లో డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పతకాన్ని ఆవిష్కరించి దేశ భక్తి గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ వి. వరలక్ష్మి, కార్యదర్శి సి. జకరయ్య, ప్రిన్సిపాల్ వి. హథీరాం, ఖజానాదారు సి.విక్టోరియా వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. హథీరాం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అందించిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరికి గుర్తు చేసే పర్వదినమని అన్నారు. కళాశాల చైర్మన్ వి. వరలక్ష్మి తన ప్రసంగంలో, స్వాతంత్ర్య సమరయోధుల అపార త్యాగాల వల్లనే మన దేశానికి రాజ్యాంగం లభించిందని తెలిపారు. కార్యదర్శి సి. జకరయ్య మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా స్పష్టంగా నిర్దేశించిందని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, నైతిక విలువలు కలగలిపిన విద్యను పొందుతూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆయన కోరారు.

# అల్లూరి జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పాడేరు, జనవరి 26, (ప్రభాతవార్త):**

స్థానిక తలారిసింగి ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వీకరించి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖలు సాధించిన ప్రగతిని చదివి వినిపించారు. ఆనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు గాం గంటం దొర కుటుంబ సభ్యులు రాంబాబు, బాబురావు లను దుస్సాల్వా, పూలమాలతో వారిని సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన మారుమూల గిరిజన ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా మందుల సరఫరా మరియు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ ప్రత్యేక దళాలు నిర్వహించిన ఆపత్కాలంలో ప్రమాదాలు ఎదురైనపుడు ఏ విధముగా ఎదుర్కోవాలో, పోరాడాలో చూపించిన ప్రదర్శన, పోలీస్ డాగ్ రాక్ యొక్క విన్యాసాలు మరియు డాగ్ షో ఆహూతులను విశేషంగా ఆకట్టుకొన్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు చేసిన సంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అలరించాయి. పెదగరువు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శనలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. చిల్డ్రన్ హోమ్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ,పాడేరు విద్యార్థినులు ద్వితీయ స్థానం, హుకుంపేట మండలం గుత్తలపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్సీ అకాడమీ విద్యార్థులకు ప్రత్యేక అకర్షణగా నిలిచి ప్రశంస అవార్డు ను అందించటం జరిగింది. ఏజెన్సీలోని 10 పాఠశాలల, కళాశాలల,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరేడ్ మార్చ్ ఫాస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కేజీబీవీ,



హుకుంపేట బాలికల పాఠశాలకు ప్రథమ బహుమతి, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల తలార్ సింగి బాలుర పాఠశాల ద్వితీయ బహుమతి, కేజీబీవీ, డుంబ్రిగుడ బాలికల పాఠశాల మూడవ బహుమతి సొంతం చేసుకున్నారు. అటవీ శాఖ శకటానికి ప్రథమ బహుమతి, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటుచేసిన శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఏర్పాటు చేసిన శకటానికి తృతీయ స్థానం లభించింది. స్టాల్స్ ఏర్పాట్లు: ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ విడివికే లపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయం ఉద్యానవన శాఖ సంయుక్తంగా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, కాఫీ బోర్డు , గిరిజన సహకార సంస్థ, భూగర్భ మరియు జల వనరులు పరిశ్రమల శాఖ సంయుక్తంగా , ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, పాఠశాల విద్యా శాఖ, గృహ నిర్మాణ శాఖ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయం ఉద్యానవన శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్ కి ప్రథమ బహుమతి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ కి ద్వితీయ బహుమతి, కాఫీ బోర్డు స్టాల్ నకు తృతీయ బహుమతి సొంతం చేసుకున్నాయి. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, శకటాలకు, స్టాల్స్ నకు బహుమతులను సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు ఇంచార్జ్ డిఎఫ్వో కె. ఉమా మహేశ్వరి, ఇంచార్జ్ డిఆర్వో అంబేద్కర్, ఇంచార్జ్ ఆర్ డివో ఎమ్ వివిఎస్ లోకశ్వరరావు, రాష్ట్ర సాంస్కృతిక, జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ జెండా

**అడ్డతీగల జనవరి 26, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా అడ్డతీగలలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు జరిగాయి అడ్డతీగల తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఫారెస్ట్ ఆఫీస్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని దీనికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనా సంఘం అధ్యక్షుడిగా ఉండి మనకు కల్పించిన హక్కులు పొందుతున్నామన్నారు. ఫారెస్ట్ ఆఫీసు ఆవరణలో సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు, అడ్డతీగల పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ నరసింహమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంఈఓ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు,అనంతరం ఉత్తమ సేవలు అందించిన రెవిన్యూ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పలు ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాల్లో అడ్డతీగల పంచాయతీ సెక్రటరీ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.కార్యాలయాల ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ గీతాలు ఆలపించి వీక్షకులను ఆకట్టుకున్నారు.

## గొల్లకోటి శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ అనంత బాబు

**అడ్డతీగల,జనవరి 26, ప్రభాతవార్త**



అడ్డతీగల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గొల్లకోటి శ్రీను ఇటీవల మరణించడం పార్టీకి తీరని లోటు అని గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు అన్నారు. శ్రీను నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ, ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం శ్రీను చేసిన కృషిని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గుర్తు చేసుకున్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, వైఎస్ఆర్సీపీ నాయకులు నక్క మోహన్, ముప్పెనశెట్టి శ్రీనివాస్, రాజా రమేష్, సామిదల శ్రీను మరియు ఇతర పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ బృందం

**అడ్డతీగల జనవరి 26, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ 60వ జన్మదినాన్ని పురస్కరించుకుని, పోలవరం జిల్లా ఎమ్మార్పీఎస్ బృందం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా పోలవరం జిల్లా ఉపాధ్యక్షులు వేమగిరి అర్జున్ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చైర్మన్ కి పుష్పగుచ్ఛం అందజేసి, గౌరవపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వారి ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, దళిత సామాజిక వర్గాల సంక్షేమం కోసం వారు చేస్తున్న కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేమగిరి అర్జున్ పోలవరం జిల్లా ఉపాధ్యక్షులు (ఎమ్మార్పీఎస్), సవరపు సురేష్ అడ్డతీగల మండల కన్వీనర్ (ఎమ్మార్పీఎస్), ఏడిద వీర్రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు, మోర్త అప్పారావు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ భేటీలో ఎస్సీ సామాజిక వర్గాల సమస్యలపై మరియు రాబోయే రోజుల్లో కమిషన్ ద్వారా జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వారు క్లుప్తంగా చర్చించారు.

## వి.ఆర్.పురంలో ఘనంగా 77.గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వి.ఆర్.పురం,జనవరి 26,ప్రభాతవార్త**



మండల కేంద్రం వి.ఆర్.పురంలో సోమవారం 77.వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరస్వతి స్వాతంత్ర్య వీరుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, మువ్వన్నెల జెండాను ఎగురవేదారు. మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడిఓ ఇమ్మానుయేల్, అటవి శాఖ కార్యాలయంలో ఎఫ్.ఆర్.ఓ ఎస్.రామకృష్ణ, వెలుగు కార్యాలయంలో ఎ.పి.ఎం సోమి నాయుడు, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు లు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని, పలువురు వక్తలు మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మీ, జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, ఎంపిటిసి బంధం.విజయలక్ష్మి, పూనెం.ప్రతీఫ్ కుమార్, వాళ్ళ.వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అధ్యక్ష,కార్యదర్శులు బొర్రా.నరేష్ కుమార్, పాయం.రామారావు, సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, వైసిపి నాయకులు బొడ్డు.సత్యనారాయణ, చిక్కాల.బాలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం

**ఎటపాక : జనవరి 26 ( ప్రభాతవార్త ):**



భారత గణతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు శ్రీనివాస రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థుల తో కలిసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం అందించిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరికి గుర్తు చేసే పర్వము దినం అని అన్నారు. విద్యార్థులు విద్య తో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు.యువత రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశ ఐక్యత, సమైక్యత కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు.

## విద్యార్థిని విద్యార్థులకు విద్య, ఆట సమగ్రీలు పంపిణీ

**డుంబ్రిగూడ: జనవరి: 26:( ప్రభాతవార్త):**



అక్షర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ విశాఖపట్నంవారి ఆర్థిక సహకారంతో కండ్రు ్న ప్రభుత్వ ప్రాథమికో న్నత పాఠశాలలు చదువుతున్న 108 మంది విద్యార్థునీ ,విద్యార్థులకు రిపబ్లిక్ డే సందర్భంగా స్టీల్ వాటర్ బాటిల్ నోట్ బుక్కులు పెన్సిల్లు క్రికెట్ బ్యాట్లు సెటిల్మెంట్ బ్యాట్లు పంపిణీ చేయడం జరిగిందనీ ఎంఈఓ తెలిపారు. గిరిజన విద్యార్థునీ, విద్యార్థులకు విద్యా సమ గ్రీ తో పాటు, ఆట వస్తువులు కూడా పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని ఎంఈఓ కొనియాడారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధి బాంధవి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ పడాల్, ఆ పాఠశాల ఉపాధ్యాయులు సంజీవరావు, నిరంజన్, కొండబాబు రాంబాబు అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.న్థి...

## పాడేరులో ఘనంగా 77 వ గణతంత్ర వేడుక

**పాడేరు,జనవరి26 ప్రభాతవార్త:**



సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీ పూజ ఆవిష్కరించారు. అనంతరం ఐటిడిఏ లో వివిధ విభాగాలు సేవలందిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. ముందుగా స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, బిర్సా ముండా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డిఆర్డిఏ పిడి వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, ,జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజ నీరింగ్ సిబ్బంది, టి డి ఏ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**పాడేరు,జనవరి26, ప్రభాతవార్త:**



గిరి కైలాస్ క్షేత్రంలో మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కర ణ పాడేరు గిరి కైలాస్ క్షేత్రంలో జరగనున్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి గోడ పత్రికను (పోస్టర్) సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు , కొట్టగుల్లి ఉషారాణి పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి రమాదేవి, కొట్టగుల్లి సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, శ్రీ మొదకొండమ్మ తల్లి ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఉప సర్పంచ్ బూరెడ్డిరామానాయుడు, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, అదేవిధంగా, ఉత్సవాలకు సంబంధించిన డిజిటల్ బ్యానర్‌ను పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఆవిష్కరించారు.

## మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**డుంబ్రిగూడ: జనవరి: 26:( ప్రభాతవార్త):**



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తూ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన ఆగస్టు 15న చేసుకునే పండుగ ఒక ఎత్తైతే జనవరి 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుక భారతదేశ అధికార పరిపాలన గా పండుగ జరుపుకోవ డం ఎంతో ఆనందయ్యకమన్నారు. పండుగ నిర్వహణకు ఎంతోమంది మన భారతదేశ త్యాగ మూర్తులు ప్రతిఫలంగా స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తాసిల్దార్ త్రివేణి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ శాఖ అధికారులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధి లక్ష్యం - జెవివిఎన్ మూర్తి

**ముంచంగిపుట్టు జనవరి 26 (ప్రభాతవార్త)**



ప్రతి గిరిజన గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడమే కాకుండా సమస్యలు లేని గిరిజన గ్రామాలుగా ముందుకు నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రతి గ్రామానికి త్రాగునీరు, పక్కా రహదారి, విద్య వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయడమే వైసీపీ లక్ష్యమని వైసీపీ యువజన విభాగం జిల్లా నేత వైసీపీ సీనియర్ నాయకులు జే.వీ.వీ.ఎన్ . మూర్తి అన్నారు. అంతే కాకుండా కించాయిపుట్టు పంచాయితీ రాములు గ్రామంపై తమకు ఎప్పుడూ ప్రేమ ఉంటూనే ఉం టుందని అది ఎప్పుడూ తగ్గబోదని ఆ గ్రామ అభివృద్ధి ద్యేయంగా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర పనిచేస్తూ ఉంటారని జె వి వి ఎన్ మూర్తి అన్నారు. ఆ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పర్యటించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటన కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు సుభద్ర కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గొల్లోరి సన్యాసిరావు, చెండా పాపా రావు, పంచాయతీ కోఆర్డినేటర్ గంపరాయి ధనార్జున్, రొబ్బ రాజారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాడేరు ఏ పీ ఓ కార్యాలయంలో వేడుకలు

**పాడేరు,జనవరి26, ప్రభాతవార్త:**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాడేరు ఏపీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఉత్తమ అవార్డు అందుకున్న సమాచార పౌర సంబంధాల శాఖ సీనియర్ అసిస్టెంట్ పి. శ్రీనివాసరావు ను డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది ఏవిఎస్ కె. వెంకటరావు, జూనియర్ అసిస్టెంట్ కె.సంధ్యా, టైపిస్ట్ రమేష్, వరలక్ష్మీ, శివ, పుష్ప శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీకాకుళం వార్త





# ప్రగతి పథంలో సిరి'కాకుళం'

**43 శాతం జీడీపీ వృద్ధితో రాష్ట్రంలోనే మూడో స్థానం -'స్త్రీ నిధి' ద్వారా రూ.278 కోట్ల రుణాలు మంజూరులో ప్రథమ స్థానం -పొందూరు ఖాదీకి 'జీఐ' హోదా దక్కడం గర్వకారణం -సంక్షేమ పథకాల్లో జిల్లాకు అగ్రస్థానం -77వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

శ్రీకాకుళం, జనవరి 26 , ప్రభాతవార్త

జిల్లాలో అభివృద్ధి వెల్లువలా సాగుతోందని, అన్ని రంగాల్లోనూ శ్రీకాకుళం జిల్లా అగ్రగామిగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన జిల్లా ప్రజలనుద్దేశించి ప్రగతి సందేశం ఇచ్చారు. అంతకుముందు ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పరేడ్ బృందం నుంచి గౌరవ వంద నాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా సాధించిన పలు విజయాలను ఆయన వివరించారు. శ్రీకాకుళం జిల్లా రెండో త్రైమాసికాంతానికి 43 శాతం జీడీపీ వృద్ధిని సాధించి రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు. అలాగే పొదుపు సంఘాల మహిళలకు 'స్త్రీ నిధి' ద్వారా రూ.278 కోట్ల రుణాలు అందించి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని సగర్వంగా ప్రకటించారు. ఉపాధి హామీ పథకంలోనూ 137.32 లక్షల పనిదినాలు కల్పించి రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

**సంక్షేమమే ఊపిరిగా..**

ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా ముందుందని కలెక్టర్ వివరించారు. దీపం-2 కింద జిల్లాలో ఈ ఏడాది జనవరిలో ఇప్పటివరకు 1,91,015 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి, 48 గంటల్లోనే రూ.9.31 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. తల్లికి వందనం పథకం కింద 2,54,408 మంది లబ్ధిదారులకు రూ.330.73 కోట్ల నిధులు అందజేశామన్నారు. ఎన్టీఆర్ భరోసాతో జిల్లాలో 3,09,386 మందికి ప్రతి నెలా రూ.131.79 కోట్ల పింఛన్లను ఇంటివద్దే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

**రైతు సంక్షేమం - సాగునీరు**

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద 2.79 లక్షల మంది రైతులకు రూ.370.32 కోట్లు పెట్టుబడి సాయం అందించామన్నారు. సాగునీటి రంగంలో హిరమండలం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను రూ.176.35 కోట్లతో శరవేగంగా పూర్తి చేస్తున్నామని, ఇది పూర్తయితే 2.12 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.

**పొందూరు ఖాదీకి ప్రపంచ గుర్తింపు:**

జిల్లాలోని పొందూరు ఖాదీకి భౌగోళిక సూచిక (జీఐ) హోదా లభించడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ కొనియాడారు. దీనివల్ల చేనేత కార్మికుల నైపుణ్యానికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... జిల్లాలో పునఃప్రారంభ మైన అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం నిరుపేదలకు అందుతోంది. విశాఖ భాగస్వామ్య సదస్సులో భాగంగా జిల్లాకు 5 ప్రాజెక్టుల ద్వారా రూ.5,368 కోట్ల పెట్టుబడులు, 15,135 మందికి ఉపాధి రానుందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 51,871 శస్త్ర చికిత్సలకు గాను రూ.112.81 కోట్ల సాయం అందించామని, అరసవిల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం నిర్ణయించిందని, ఏడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధులకు కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆర్డీవోలు, ఏఎస్పీలు, డీఎస్పీలు, జిల్లాలోని ఆయా శాఖలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కంచిలి, జనవరి 26 ప్రభాతవార్త:

కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం 9గంటలకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.జగదీశ్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన భారతదేశం 1947 తరువాద సొంతంగా రాజ్యాంగం తయారు చేసుకుంది. దేశ పాలన మొత్తం రాజ్యాంగం ప్రకారం జరుగుతుందని పేర్కొన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ. మరియు చరిత్ర అధ్యాపకులు నరసింహ కుమార్ దాస్ రాజ్యాంగ రచన కమిటీ ఏర్పాటు, ప్రపంచంలో చాలా దేశాల నుంచి ముఖ్య విషయాలు గ్రహించి ఉత్తమ రాజ్యాంగ రచన జరిగిన విషయాలు విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.సి.హెచ్ పట్నాయక్ మరియు జె.వాసుదేవరావు, సోమేశ్వరరావు, గరా వేణుగోపాల్, కోదండరావు, బబితా కుమారి, సాలీనా వెంకటరావు, అధ్యాపకేతర సిబ్బంది, భుబన పంకజ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.

## స్వాతంత్ర్య ఫలాలు మనందరివి ..ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

కవిటి, జనవరి 26 (ప్రభాతవార్త)



స్వాతంత్ర్య ఫలాలు మనందరివి అంటూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. సోమవారం 77వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడపుట్టుగలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, కవిటి పంచాయతీ కార్యాలయంలో ఈవో ఎం.రవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎన్.విశ్వనాథం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హెల్త్ త్రినాథ్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మురళీమోహన్, కవిటి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవివర్మ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ధనుంజయ మజ్జిలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు మనమంతా ఘనంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమని భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 11 రోజులు పాటు లిఖించి ఆనాటి నుంచి గణతంత్ర దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకున్న ఘనత మనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్, మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాజీ సర్పంచ్‌లు అరంగి మధు, పాండవ చంద్రశేఖర్, ఉషోదయ అధ్యక్షులు అరంగి కృష్ణారావు, కార్యదర్శి పోల్లాయి రుద్రయ్య, ఉపాధ్యక్షులు చక్రి, ఎస్ఎంసి చైర్మన్‌లు తెప్పల మోహన్‌రావు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ ధనుంజయ మజ్జి, గ్రామ పెద్దలు అరంగి త్రివిక్రమరావు, గోరకల రామారావు, నెయ్యిల శ్రీధర్, బర్ల నాగభూషణం, వజ్ర రంగారావులతోపాటు పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డిజి పురం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సంతబొమ్మాళి, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గల జాతీయ నాయకులు రాధాకృష్ణన్, గాంధీ, అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, వివేకానంద విగ్రహాలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మార్పు అశోక్, అట్టాడ తిరుపతిరావు, వైస్ ఎంపీపీ పొందల తులసమ్మ, కోత సతీష్, చాట్ల అప్పలస్వామి, అంధవరపు నాగేశ్వరరావు, లమ్మత చక్రవర్తి, లమ్మత రవికుమార్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు ప్రధానోపాధ్యాయులు గంగన్న, అశోక్, చక్రవర్తి ప్రసంగిస్తూ గణతంత్రదినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు వలన ప్రజలలో దేశభక్తి కలిగి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలుపుతూ, జాతీయ నాయకుల సేవలను కొనియాడారు. విద్యార్థులు వేసిన నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అంబేద్కర్ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్యప్రకాష్, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మన్నాయుడు, కె.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, దయా సాగర్, శ్రీధర్, మార్కండేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాన డ్రైనేజీ కాలువలపై విచ్చలవిడిగా వ్యాపార సముదాయాలు -చోద్యం చూస్తోన్న మున్సిపల్ అధికారులు

రాజాం, జనవరి 26 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీలో ప్రధాన డ్రైనేజీ కాలువలపై వ్యాపార సముదాయాలు విచ్చలవిడిగా నిర్మాణాలు చేపడుతున్నారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన ఉండే ప్రధాన డ్రైనేజీ కాలువపై టిఫిన్ హోటల్, అలాగే చిన్న చిన్న వ్యాపార సముదాయాలు నిర్మాణాలు చేపట్టారు. ముఖ్యంగా పాలకొండ రోడ్డులో ఉన్న జేజే ఇనోటెల్ పక్కన ఉన్న ఓ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ కూడా ఈ ప్రధాన కాలువ పైనే నిర్మాణం చేపట్టారు. ఈ విధంగా నిర్మాణాలు చేపడుతుంటే మున్సిపల్ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అదేవిధంగా మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా ఇలాంటి నిర్మాణాలు చేపడుతూనే ఉన్నారు. ఈ నిర్మాణాల విషయంలో మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావును వివరణ కోరగా ఇలాంటివి నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పైల సుబ్బారావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 26 ప్రభాతవార్త:

పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు, తెదేపా పాతపట్నం మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి తాతయ్య పైల సుబ్బారావు 41వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, తెలుగుదేశం నాయకులతో కలిసి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీర్తిశేషులు పైల సుబ్బారావు చేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పైల బాబ్జీ, సైలాడ సతీష్, అక్కంధ్ర సన్యాసిరావు, మల్లిఖార్జున డాక్టర్, మద్దు రామారావు, శ్రీను, కలమట భుజంగరావు, సిర్ల ప్రభాకరరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వతంత్ర సమరయోధుడు సుబ్బారావుకి నివాళులర్పించారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి 25వ వార్షికోత్సవం సర్పంచ్ భగవాన్ దాస్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం

కొత్తూరు, జనవరి 26 (ప్రభాతవార్త):



కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీలో సోమవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నేతాజీ నగర్ కాలనీలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి 25వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లెమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్ నాయుడు నేతృత్వంలో ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమం భక్తుల రద్దీతో కోలాహలంగా సాగింది. ఈ వార్షికోత్సవ వేడుకలకు కొత్తూరు, కర్లెమ్మ, నేతాజీ నగర్ కాలనీ, పారాపురం గ్రామాల నుండి సుమారు 3 వేల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ భగవాన్ దాస్ నాయుడు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగుల వరప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ ఎద్దు కన్నం నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చోడవరపు జోగినాయుడు, ఎద్దు శ్రీను, చోడవరపు రాము, లోతుగడ్డ కృష్ణం నాయుడు, బీజేపీ నాయకురాలు కాపల దమయంతి, విశ్రాంత ఉపాధ్యాయులు శెట్టి భానూజీ రావు మాస్టర్, వార్డు మెంబర్లు మునకాల సంతోష్, కాదూరి వాసు, టొంపల రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సంతకవిటి, జనవరి 26 ప్రభాతవార్త



మండలంలో సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ఐ జెండా ఆవిష్కరించారు. చుట్టుపక్కల గ్రామాల పాఠశాలల్లో జాతీయ జెండాను హెచ్ఎంలు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే శ్రీహరినాయుడుపేట పాఠశాలలో హెచ్ఎం రమణ జాతీయ జెండాను ఎగుర వేశారు. జాతీయ ఉద్యమ నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందు రోజు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పిల్లలకు స్వీట్స్ బిస్కెట్లు చాక్లెట్లు పంచారు.

## సీతంపేట ఐటిడిఏలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

సీతంపేట, జనవరి 26 ప్రభాతవార్త :



సీతంపేట ఐటిడిఏలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పిఓ పవర్ స్వప్నిల్ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఐటిడిఏ ప్రగతిపై ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఐటీడీఏ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు పురోగతిపై అధికారులను అభినందించారు. అదే తరహాలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రతి గిరిజన గ్రామాలు త్రాగునీరు రహదారులు విద్య వైద్యం పూర్తి స్థాయిలో అందే విధంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. టెన్త్‌లో శత శాతం గిరిజన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, పిహెచ్ ఓ వెంకట గణేష్, ఉప విద్యాశాఖ అధికారి పి.నారాయుడు, చిరంజీవులు, జిసి డిఓ రాములమ్మ, ఏవో సునీల్, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీకన్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బిబి మిశ్రా, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ డి.శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వై.ఆమన్నరావు జెండా ఎగురవేశారు.

## జలుమూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవం

జలుమూరు, జనవరి 26 ప్రభాతవార్త:



స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో జె.రామారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బంక్రోతు చిన్నమ్మడు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై అశోక్ బాబు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సోమవారం ఎగురవేశారు. ఎంపీపీ వాన గోపి మండల రెవెన్యూ కార్యాలయంలో, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థతోనే నేడు మన దేశం భద్రతతో పాటు అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నీటి సంఘం అధ్యక్షులు మొయ్యి శ్రీనివాసరావు, పిరియ వెంకట్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్.ప్రసాదరావు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సన్యాసిపుట్టుగలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త :



మండలం కేశుపురం గ్రామ పంచాయతీ సన్యాసిపుట్టుగ గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు పాల్గొని పూలమాల వేసి ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జీవితమంతా సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, విద్యావ్యాప్తి, మరియు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అంకితం చేశారని కొనియాడారు. చిన్నతనంలోనే కులవ్యవస్థ వల్ల ఎదురైన వివక్షను తట్టుకుని, విద్యను ఆయుధంగా తీసుకుని ముందుకు సాగిన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ బోర పుష్ప, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్, కుల సంఘాల నాయకులు, కూటమి నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రణస్థలం, జనవరి 26 ప్రభాతవార్త



మండలంలోని రణస్థలం పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, జనసేన నాయకులు సువ్వాడ రామారావు, గుడిపాటి ప్రదీప్, వార్డ్ మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ కమిటీ అధ్యక్షులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలితాలు అందరికి అందిన నాడే నిజమైన గణతంత్రం

కోటబొమ్మాళి, జనవరి 26 (ప్రభాతవార్త):



మండలంలో సోమవారం వాడవాడలా 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఎంపీడీవో కె.ఫణీంద్ర కుమార్ జాతీయ జెండాను అవిష్కరించారు. ముఖ్య అతిథిగా హజరైన ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులు మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు సాధించి తెచ్చిన స్వాతంత్ర్య ఫలితాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిన నాడే స్వాతంత్ర్య ఉద్యమ నేతలకు నిజమైన గణతంత్రమని నివాళులన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ టిడిపి నాయకులతో కలిసి జాతీయ జెండాను అవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ అవరణలో ఎస్ఐ సత్యన్నారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే అంబేద్కర్ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు బోకర జడ్డెన్న, దువ్వారపు సింహాచలంతో పాటు కరజాన భాస్కరరావులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జూనియర్ ఛాంబర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అప్పాపురం వాసి

లావేరు, జనవరి 26 ప్రభాతవార్త



విశాఖపట్నం జెసిఐ వైజాగ్ వారియర్స్‌కు ప్రెసిడెంట్‌గా శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం అప్పాపురం గ్రామానికి చెందిన పతివాడ రామారావు ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్ ప్రెసిడెంట్ జోన్మెంటల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ జోన్ సెక్రటరీ పాల్గొని బాధ్యతలను అప్పగించడం జరిగింది. తాను తీసుకున్న బాధ్యతను నిర్వర్తించటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సమయస్ఫూర్తితో నిస్వార్థంతో గొప్ప లీడర్షిప్ క్వాలిటీతో టీం వర్క్ చేస్తూ సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడడానికి సహాయపడతారని ప్రమాణ పూర్తిగా ప్రెసిడెంట్ పతివాడ రామారావు తెలియజేయడం జరిగింది. ముఖ్యఅతిథి జోన్ మెంటల్ కెవి రావు మాట్లాడుతూ మీకు ఇచ్చిన అవకాశాన్ని అద్భుతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగిపోతూ ప్రపంచ పటానికి పరిచయమయ్యే విధంగా తయారు కావాలని అభినందించారు.

## ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న ఉప్పాడ శాంతారావు

నరసన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త:



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి 1 ఉప్పాడ శాంతారావు ఉత్తమ విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన ఎంఈఓగా అవార్డును జిల్లా కలెక్టర్ దినకర్ స్వప్నిల్, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదగా అందుకోవటం పట్ల మండల ఉపాధ్యాయుల తరపున యుటిఎఫ్ శాఖ పక్షాన ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమమైన సేవలు అందించి ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు యుటిఎఫ్ ప్రతినిధులు బమ్మిడి శ్రీరామ్మూర్తి, కోరాడ వైకుంఠరావు, రాజాపు దమయంతి, నడిమింటి అప్పలనాయుడు, అప్పయ్య, జగదీష్ అభినందనలు తెలిపారు.

## రాజ్యాంగంలోని చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి : జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య

ఆముదాలవలస, జనవరి 26 (ప్రభాతవార్త)



భారత రాజ్యాంగంలోని చట్టాలను గౌరవించే విధంగా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జి రమ్య అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది అమరవీరులుగా త్యాగాలు చేశారని వారిని స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కంది విజయలక్ష్మి భాయ్, సీనియర్ న్యాయవాదులు చాపర రమేష్, సాదు ధనుంజయరావు, కింతలి త్రినాధరావు, పీవీ నరసింహులు, బురెళ్ళ సీతారాం, తమ్మినేని అన్నమనాయుడు, సీపాన గోవిందరావు, కెవి రమణమూర్తి, బగాది గోవిందరాజులు, హనుమంతు అచ్చంనాయుడు, వి.రాజేశ్వరరావు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

కంచిలి, జనవరి 26 ప్రభాతవార్త



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం.రమేష్ జాతీయ పతాక ఆవిష్కరించారు. మండల కార్యాలయం వద్ద ఎంపీడీవో వి.తిరుమలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కంచిలి సచివాలయం వద్ద డిప్యూటీ ఎంపీడీవో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ఆవరణలో గల అంబేద్కర్ గాంధీ విగ్రహాల వద్ద పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కంచిలి, బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కంచిలి తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులకు తహసిల్దార్ పుస్తకాల, పెన్‌లు అందజేశారు. శ్రీ విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ సిహెచ్ ఉమామహేశ్వరి ఆదినారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, బంగారు కురయ్య, కొల్లి ఈశ్వరరావు, మద్దిల కేశవరావు, కుర్రాయి కురయ్య, కొల్లి తాతయ్య, లండ కృష్ణ మాదిగ, సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఈఎంటీ కె.ఆఫీస్‌కు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం

పాతపట్నం, జనవరి 26 ప్రభాతవార్త:



అంకిత భావంతో సేవలు అందిస్తున్న పాతపట్నం 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) కె .ఆఫీస్ జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును తీసుకున్నారు. అత్యవసర సమయాల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించినందుకుగాను ఆయన ప్రతిభను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కె.ఆఫీస్ మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచుతుందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తానని ఆనందం వ్యక్తం చేశారు. ఆఫీస్ ఈ అవార్డు అందుకోవడం పట్ల స్థానిక వైద్య సిబ్బంది, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## అట్టహాసంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పార్వతీపురం, జనవరి 26, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, సీఆర్పిఎఫ్, ఎన్.సి.సి క్యాడెట్లు, హోమ్ గార్డ్స్ చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందనం తదితర అధికారిక ప్రక్రియల నడుమ గణతంత్ర వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. తొలుత జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డికి జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వాగతం పలుకగా, కలెక్టర్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం కలెక్టర్ కు సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయగీతాన్ని ఆలపించింది. కలెక్టర్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సభా వేదిక వద్దకు చేరుకోగా పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి. అనంతరం సభను ఉద్దేశించి కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభా వేదిక నుంచి ప్రసంగించారు. రెండవ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.దామోదరరావు, జాయింట్ కలెక్టర్, రెవిన్యూ అధికారులు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

బొబ్బిలి జనవరి 26 ప్రభాతవార్త



ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ రఘు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకులు నిర్వహంచారు. విద్యుత్ సబ్బందిని ఉద్దేసించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గున్నారు

## ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



విజయనగరం, జనవరి 26, ప్రభాతవార్త

నగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాలలో 77 వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ విశిష్టత గురించి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో ప్రసంగం చేయడం విశేషం. రాజ్యాంగం వలన ఉపయోగాలు గురించి కూడా విద్యార్థులు వివరించారు. అదేవిధంగా కొంతమంది మంది విద్యార్థులు దేశభక్తిని. దేశభక్తిని పెంపొందించే విధంగా నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కె.వి పి రాజు (శివ) మాట్లాడుతూ ఈ గణ తంత్ర దినోత్సవాన్ని కుల, మత, ప్రాంతాలకు భాష భేదాలకు అతీతంగా ఈ వేడుకలను భారతీయులంతా జరుపుతుంటారని,స్వాతంత్ర్యం రావడానికి, భారత రాజ్యాంగం ఏర్పడటానికి ఎందరో మహనుభావుల కృషి, ప్రాణత్యాగల ఫలితమని అన్నారు ప్రతి విద్యార్థి - దేశం పట్ల భక్తి, గౌరవాలను పెంపొందిం చుకోవాలన్నారు. వివిధ రకములైన పోటీల్లో ప్రతిభ కనబర్చి విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ మెడల్ను అందజేసారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రీయినా ఖాన్, డైరెక్టర్లు మధు,అశోక్, నీలిమ తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## రాజ్యాంగం అనేది దారి చూపే దిక్సూచి ..తహశీల్దార్ శ్రీనువాసరావు

శృంగవరపుకోట,జనవరి26,ప్రభాతవార్త



రాజ్యాంగం అనేది మనకు దారి చూపే దిక్సూచి లాంటిదని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనువాసరావు జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నియమాలు హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని గుర్తించుకోవాలని తెలిపారు.అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సతీష్,పోలీస్ స్టేషన్,ఎక్సైజ్,ఆర్టీసీ,సబ్ రిజిస్టర్,ఫైర్ స్టేషన్ తదితర ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అదేవిధంగా పలు పార్టీ కార్యాలయాలు, పంచాయతీ, ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్లో, కళాశాల్లో కూడా జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వాడ వాడలా రెప రెప లాడిన త్రివర్ణ పతాకం..మురిసిన మువ్వన్నెల జెండా



గరివిడి జనవరి,26 ప్రభాత వార్త

గరివిడి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడ వాడల త్రివర్ణ పతాకం రెప రెప లాడింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా మురిసిపోయింది. గరివిడి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చింత బంగార్రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, మాజీ ఎంపిపి పైల బలరాం,వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు,వలిరెడ్డి లక్ష్మణరావు, టిడిపి నాయకులు తూట శ్రీను, బొడ్డేపల్లి ప్రసన్న కుమార్, సీరపు శ్రీను,గొట్టిముక్కల సత్తిరాజు, ఎంఇఓ పి.రామారావు, గుడివాడ తమ్మినాయుడు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద పరిపాలనాధికారి గవర మధుసూదనరావు జెండాను ఆవిష్కరించారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి వి రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్ పాల్గొన్నారు. కొండపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పి.ప్రమీల, గరివిడి ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల, కొండపాలెం ఉన్నత పాఠశాల వద్ద హెచ్ ఎం. డి.రాము జాతీయ పతకాలను ఆవిష్కరించారు. గరివిడి పోలీస్ స్టేషన్ వద్ద ఏ ఎస్ ఐ ఎం వి రమణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో గంర్రేటి పెంటయ్య దొర, పి.కుమార్, బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వక్తలు వివరించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా విన్యాసాలు ఆయా వేదికలు వద్ద సభికులను ఆకట్టుకున్నాయి.

## ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం



గరివిడి జనవరి,26 ప్రభాత వార్త

ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం గరివిడి ఎంపిడిఓ ఎం బాల సుబ్రహ్మణ్యంకి దక్కింది. అంకిత భావంతో విధులు నిర్వర్తించడంతో పాటు అత్యున్నత సేవలను ప్రజానీకానికి అందించి ఉత్తమ అధికారిగా నిలవడం ముదావహం. గరివిడి ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వరిస్తున్న ఎం.బి.సుబ్రహ్మణ్యంకి జిల్లాలో ఉత్తమ ఎంపిడిఓగా ఎంపికై , జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి,ఎస్పీ దామోదర్‌ల ద్వారా అవార్డు అందుకోవడం పట్ల పలువురు అభినందించారు. గరివిడి పశు పరిశోధనా కేంద్ర ఉద్యోగి సూర్యారావు కి జిల్లా లో ఉత్తమ అధికారిగా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి,ఎస్పీ ఏ ఆర్ దామోదర్ లు అవార్డు ప్రధానం చేశారు.పలువురు సూర్యారావు కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘణ"మంటే సమూహం"తంత్రం"అంటే సూత్రం



సాలూరు జనవరి 26 ప్రభాతవార్త

సాలూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి ఆధ్వర్యంలో 77 వ ఘణతంత్ర దినోత్సవం వేడుకగ నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఉదయం అక్కడకు విశిష్ఠ అతిధిగా చేరుకున్న మంత్రి సంధ్యారాణి కి అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేశారు.ఆమె మాట్లాడుతు స్వాతంత్ర్యం తర్వాత భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగం అవసరమని 1950 జనవరి 26 నుండి ఘణతంత్ర రాజ్యాంగం అవతరించిందన్నారు. స్వేచ్ఛ స్వతంత్రం కోసం అసువులు బాసిన వారిని ఏటా స్మరించుకోవడం మన బాధ్యతని క్లారిటీ ఇచ్చారు. ఎంపీడీఓ సిబ్బంది ఇంకా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

బలిజిపేట జనవరి 26 ప్రభాతవార్త



బలిజిపేట మండలం కేంద్రంలో గల వివిధ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై సింహాచలం పతాకావిష్కరణ చేశారు తాసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ బాలమురళీకృష్ణ పతాకావిష్కరణ చేశారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడివాడ నాగమణి పతాక ఆవిష్కరణ చేశారు స్థానిక పిహెచ్చి సెంటర్లో మెడికల్ ఆఫీసర్ వైద్యాధికారిని క్రాంతి కిరణ్ మై పతాక ఆవిష్కరణ చేశారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకట నాయుడు పతాక ఆవిష్కరణ చేశారు స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పతాక ఆవిష్కరణ నిర్వహించారు, వివిధ కార్యాలయంలో ఉన్న అధికారులతో పతాక ఆవిష్కరణ నిర్వహించారు



## రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలి.. డాక్టర్ వరలక్ష్మీ

శృంగవరపుకోట,జనవరి26,ప్రభాతవార్త

రాజ్యాంగ విలువలు కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని డీవీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ పి.వరలక్ష్మీ తెలిపారు.సోమవారం మండలంలోని భవానీ నగర్ డీవీఎల్ స్కూల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి డాక్టర్ వరలక్ష్మీ విద్యార్థులకు వివరించారు. డీవీఎల్ కళాశాల ప్రిన్సిపాల్, డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరమణ,జానకీ దేవి జెండాను ఎగురవేశారు.విద్యార్థులతో దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, నృత్య కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దత్తిరాజేరు జనవరి 26 ప్రభాత వార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరి కిరణ్ జాతీయ జెండాను ఎగరవేశారు మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శివాజీ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు ప్రాథమికఆరోగ్య కేంద్రాల్లో జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రాథమికోన్నత మరియు ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ హెచ్ఎం లు జెండాను ఎగరవేశారు విద్యార్థులతో జాతీయ వందేమాతరం గేయాలు పాడారు ఎంపీడీవో కార్యాలయశీలో జెండా వందనానికి ఎంపీపీ హాజరయ్యారు అధికారులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు గిరిజనులకు అందడం లేదు..

### గిరిజనులకు జరిగిన మోసాన్ని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా..జనసేన ఇంచార్జ్ ఆదాడ మోహన్..

శృంగవరపుకోట,జనవరి26,ప్రభాతవార్త..

రాజ్యాంగం కల్పించిన హక్కులు గిరిజనులకు ఎక్కడ అందుతున్నాయని జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ ఆదాడ మోహన్ ప్రశ్నించారు.సోమవారం గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న జిందాల్ నిర్వాసితుల ఆందోళన కార్యక్రమంలో ఆదాడ మోహన్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిందాల్ సంస్థ పరిశ్రమ పేరిట రైతులు దగ్గర భూములు లాక్కుని దాదాపు 18ఏళ్ళు అవుతున్నా ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. గిరిజన రైతులకు జిందాల్ సంస్థ చేసిన మోసాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటూ వారి పోరాటంలో భాగస్వాములవుతానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్,పలువురు నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## పాచిపెంటలో రక్తదాన శిబిరం

పాచిపెంట జనవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట జూనియర్ కళాశాల సమీపంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని పాచిపెంట ఎస్ఐ ఎల్ అర్జును ప్రారంభించారు.భారత గణతంత్ర దినోత్సవం కావడంతో మాతృభూమి సేవ సంఘం, రక్తదాన శిబిరం లో పలువురు రక్తదానం చేశారు. ప్రాణదానం పాచిపెంట సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం,ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ అర్జున్ మాట్లాడుతూ.. యువత స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు. సంస్థ సభ్యులు కటారి ఈశ్వరరావు, సిరిపురం జగదీష్, రవ్వా వెంకటేష్, గంగరాజు, సత్యం నారాయణ, మురళి, ఆర్ ఎమ్ పి వైద్యులు ప్రదీప్ (నాని )గ్రామ యువత పాల్గొని సహాయ సహకారాలు అందించారు.



## ఉత్తమ డిపిపిగా మంతిని మానస

పార్వతీపురం, జనవరి26, ప్రభాతవార్త:

జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగంలో డిపిపి గా పనిచేస్తున్న మంతిని మానస ఉత్తమ అధికారిగా ఎంపికై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డిల చేతుల మీదుగా 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారంనాడు ప్రశంసా పత్రాన్నీ తీసుకున్నారు. ప్రకృతి వ్యవసాయవిభాగంలో చేసినకృషికి గాను ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్నీ తీసుకున్నారు. ఆమెను జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డిపిఎం ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు, మండల వ్యవసాయ అధికారి అవినాష్, ప్రకృతి వ్యవసాయ విభాగంఅధికారులు, సిబ్బంది, కార్యకర్తలు అభినందించారు.

## పాచిపెంటమండలంలో ఘనంగా జరుపుకున్న గణతంత్ర వేడుకలు

పాచి పెంట జనవరి 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా ఎంపీడీవో బి వి జె పాత్రో మరియు తహసిల్దార్ డి రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరం గణతంత్ర వేడుకలు నిర్వహించుకుంటున్నామని అప్పట్లో బ్రిటిష్ వారు దేశాన్ని పాలించి మన బానిస బ్రతుకులు విముక్తి కలిగించడానికి ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు పోరాటాలు చేసి ప్రాణాలు తెగించి వారు చేసిన పోరాట ఫలితమే ఈరోజు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామని ఆయన అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలలో సచివాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి వీరము నాయుడు వైస్ ఎంపీపీ నారాయణఎంఈఓ ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, జనవరి 26, ప్రభాత వార్త

నెల్లిమర్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ విద్యాసంస్థల వద్ద ప్రభుత్వ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రామకృష్ణ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ ఎంపీడీవోలు శంకర్ జగన్నాథం, రవికుమార్ ఎంఈఓ లు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, సిద్ధాంతం త్రినాధరావు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కే. శ్రీకాంత్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ రాజు, నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ జనార్దన్ రావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. నగర పంచాయతీ కార్యక్రమంలో చైర్పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ లో సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు కౌన్సిలర్లు, మేనేజర్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ,వానపల్లి వీరభద్రరావు, ఎం ఎం నాయుడు, రవ్వా నాని, కాళ్ల సత్యవతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ ధనుంజయ్‌కు ఉత్తమ అధికారి అవార్డు

నెల్లిమర్ల జనవరి 26 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ధనుంజయ్ కు ఉత్తమ వైద్యాధికారి అవార్డు లభించింది. విజయనగరంలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ ధనుంజయ్ జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.ధనుంజయ్ ను పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది అభినందించారు.

## కలెక్టర్ ఎస్పీ చేతులమీదుగా అవార్డు అందుకున్న వీఆర్వో రాము



దత్తిరాజేరు జనవరి 26 ప్రభాతవార్త

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వృత్తిలో ప్రతిభ కనబరిచిన అధికారులకువిజయనగరం పేరెంట్స్ గ్రౌండ్లో కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదగా ఎంపికైన అధికారులకు అవార్డును సోమవారం అందజేశారు అందులో భాగంగా దత్తిరాజేరు మండలం గడసాం రాజుల రామచంద్రపురం సచివాలయ కార్యాలయంలో విలేజ్ రెవెన్యూ అధికారిగా పనిచేసిన నాకు ఉత్తమ సేవ అవార్డు లభించింది అన్నారు కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా సోమవారం అవార్డు అందుకోవడం జరిగిందన్నారు అవార్డు అందుకోవడం పట్ల పలువురు అభినందించారు దత్తరాజేరు తాసిల్దార్ హరి కిరణ్ కార్యాలయ సిబ్బంది నాతోటి రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు

## భోగాపురం డి.ఎస్.పి, సిఐ లపై చర్యలు తీసుకోవాలి..

### జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా..

చీపురుపల్లి జనవరి 26 ప్రభాత వార్త...



విజయనగరం జిల్లాలోని ముంజేరు దళితులపై వివక్షత చూపిస్తున్న భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ డీఎస్పీలు పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు కోరారు. సోమవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి వింత పత్రాన్ని అందజేస్తూ ముంజేరు దళితులపై పెట్టిన అక్రమ కౌంటర్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దళిత నాయకులు టి సంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వేపాడ ,జనవరి 26, ప్రభాతవాం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖ లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు వల్లంపూడి ఎస్సై ఎస్ సుదర్శన్ తెలిపారు.వేపాడమండలం అరిగిపాలెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తవలస మండలం సంతపాలెం గ్రామానికి చెందిన గొట్టిపాటి నాగరాజు(72)అనే వ్యక్తి ఆటోలో నుండి జారి రోడ్డుపై పడి పోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి .చెవి లోపల నుండి రక్త స్రావం జరుగుతూ ఆదివారం రాత్రి విశాఖపట్నంలోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆ మేరకు మృతిని కుమారుడు గొట్టిపాటి తాతారావు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ బి నాగేశ్వరరావు కేసు నమోదు చేసి, విశాఖ కేజిహెచ్ లో వారి బంధువుల సమక్షంలో శవ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ప్రశంస పత్రాలు అందుకున్న సమాచార శాఖ సిబ్బంది



పార్వతీపురం, జనవరి26, ప్రభాతవార్త:

సమాచార శాఖ విభాగంలో పనిచేస్తున్న సమాచార శాఖ డివిజనల్ పీఆర్ఓ జి.వి.రవికుమార్, రికార్డ్ అసిస్టెంట్ ఎ.నాగేశ్వరరావు, టెక్నికల్ సబార్డినేట్ టి.లక్ష్మణ లకు 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారు చేసిన సేవలకు ఉత్తమ అధికారులుగా గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు .

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మెరకముడిదాం, జనవరి26, ప్రభాతవార్త:



మండలంలో మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయం,మండల అభివృద్ధి కార్యాలయం, స్థానిక కస్తూర్బా పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మరియు ప్రైవేట్ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ తాహసిల్దార్ ఆకుల సులోచడానికి పతాక ఆవిష్కరణ చేశారు. మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్, ఏవో సుదర్శన్ పట్నాయక్, మండల నాయకులు కోట్ల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణుగోపాలరావు, సిరివూరి రమణ రాజు, కె ఎస్ ఆర్ కె ప్రసాద్, తలచుట్ల హరిబాబు, అధికారులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు గుర్తింపు

మెరకముడిదాం, జనవరి26, ప్రభాతవార్త:

మండలంలో రెవెన్యూ పరిశీలకులు గా పనిచేస్తున్న డి రామ్ కుమార్ కు ఉత్తమ సేవలు అందించినందులకు, గణతంత్ర దినోత్సవము పురస్కరించుకొని కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మండల రెవెన్యూ తాహసిల్దార్ ఆకుల సులోచన రాణి మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పాఠశాలకు పదివేల రూపాయలు వితరణ

మెరకముడిదాం, జనవరి26, ప్రభాతవార్త:



మండలంలో కస్తూర్బా పాఠశాలకు కుర్చీలు మరియు ఫర్నిచర్ నిమిత్తం మెరకముడిదాం గ్రామానికి చెందిన, సమాజ సేవకులు పెనుమత్స రఘు రామ కృష్ణరాజు పదివేల రూపాయలు చెక్కును పాఠశాల ప్రిన్సిపాల్ గౌశ్యా బేగం కి అందజేశారు. గతంలో తల్లిదండ్రులు సమావేశం అయినప్పుడు కుర్చీలు నిమిత్తం పాఠశాలకు సహాయం అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే గణతంత్ర దినోత్సవం రోజున ఈ చెక్కు అందజేస్తున్నట్లు రఘురామకృష్ణ రజి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు, మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్, స్థానిక నాయకులు మాజీ డిసిఎంసి చైర్మన్ సిరువూరి రమణ రాజు( పెదబాబు), తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, సీతారామరాజు, పల్లి కృష్ణమూర్తి నాయుడు, తలచుట్ల హరిబాబు, శివ డాక్టర్, బోనెల గోపి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి కాలేజ్ విద్యార్థినికి వీరగాధ 5.0 అవార్డ్

### జాతీయ స్థాయిలో పావనీకి గోల్డ్ మెడల్ 10 వేలు నగదు పురస్కారం



సాలూరు జనవరి 26 ప్రభాతవార్త :

కేంద్ర రక్షణ,విద్యా మంత్రిత్వశాఖలు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వీరగాథ 5.0 పోటీలకు ఇంటర్ మీడియట్ విభాగంలో సాలూరు పట్టణ శ్రీ సత్యసాయి జూనియర్ కాలేజ్ విద్యార్థిని బి.పావని కి జాతీయస్థాయి వీరగాథ అవార్డ్ లభించింది.అందులో భాగంగా 24 వ తేదీ డిల్లీలో కేంద్ర మంత్రులు జయంత్ చౌదరి,సంజయ్ సేత్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ 10 వేలు నగదు పురస్కారం అందజేశారు.అలాగే 25 న పావనీతో పాటుగా అవార్డు పొందిన విద్యార్థులకు ప్రధానమంత్రి భవన్ ఇంకా ఢిల్లీలో ప్రముఖ ప్రాంతాలు చూపెట్టారు.అంతే కాకుండా సోమవారం 77వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పేరేడ్ ను వీక్షించేందుకు ప్రత్యేక ఆహ్వానం కల్పించారు.ఈ అవార్డ్ కు దేశం మొత్తం మీద నుండి 25 మంది విద్యార్థులు ఎంపిక కాగా మన రాష్ట్రం నుంచి పావని ఎంపిక కావడంతో శ్రీ సత్యసాయి జూనియర్ కాలేజ్ చైర్మన్ కొల్లి.స్వాములు, ప్రిన్సిపాల్ చిప్పాడ ప్రసాదరావు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవోగా "డోల శంకర్రావు"

గజపతినగరం, జనవరి 26 (ప్రభాతవార్త)



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న డోల శంకర్రావుకు జిల్లా స్థాయి ఉత్తమ డిప్యూటీ ఎండిఓగా అవార్డు అందుకున్నారు. విజయనగరం జిల్లా పరిషత్ ప్రాంగణంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చేతులమీదుగా ఈ అవార్డు, ప్రశంసపత్రం డోల శంకర్రావు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి. కళ్యాణి ,కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు శంకర్రావును అభినందించారు.



## అపర్ణ ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

రామభద్రపురం,జనవరి 26 (ప్రభాతవార్త)

విశిష్ట సేవలకు గుర్తింపుగా అపర్ణకి రామభద్రపురం మండలం అరికాతోటలో పని చేస్తున్నారు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ రాం సుందరరెడ్డి, ఎస్పీ దామోదర్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. ఐతీ అపర్ణ ఇక్కడ విధుల్లో చేరిన నుంచి మంచి సేవలు, మెరుగైన వైద్యం అందించడం, అస్పత్రి లో డెలివరీ లు జరిగేలా ప్రోత్సాహం చేశారు.

## జాకేరులో వైభవంగా ముగిసిన తీర్థ మహోత్సవాలు

### ఆకట్టుకున్న సంగిడీ రాళ్లు, గుర్రాల పరుగు ప్రదర్శన

వేపాడ, జనవరి 26, ప్రభాతవార్త



వేపాడ మండలం జాకేరు గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించిన శ్రీ పైడమ్మ ,చిన్నమ్మ పేరంటాలు, వీరాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా ముగిశాయి. గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బుద్ధ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంగిడీరాళ్ల పోటీలు, గుర్రాల పరుగు ప్రదర్శన మండల ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. విజేతలగా నిలిచిన వారికి వేలాది రూపాయల నగదు బహుమతులను నిర్వాహకులు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. రెండు రోజులు రాత్రింబవళ్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఈ తీర్థ మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

## పద్మావతికి విశిష్ట గౌరవం

### నిస్వార్థమైనా సేవలకు విలువైన గౌరవం -సంజీవరక్ష ఫౌండేషన్, శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలకు ప్రశంసలు

పార్వతీపురం, జనవరి26, ప్రభాతవార్త:



నిరాడంబరం, నిస్వార్థమైన మనస్తత్వం, కల్మషంలేని మానవత్వం, ప్రజాసేవాలో మానవ సేవే మాధవ సేవగా నమ్మిన మహిళా మానవత్వం. కష్టం తప్ప కల్మషం లేని గిరిజన ప్రజలకు సేవ చెయ్యాలనే లక్ష్యం తో దూబ పద్మావతి సంజీవరక్ష ఫౌండేషన్ సంస్థను స్థాపించారు. ఈ సంస్థతో పాటు పాలకొండలో ఉన్న శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహాయ సహకారంతో ఆరోగ్య శిబిరాలు, పేద ప్రజలకు వస్త్రాలు పంపిణి, ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థినీల ఆరోగ్యానికి అండగా శేనిటరీపేడ్స్ పంపిణి వంటి పలు సేవా కార్యక్రమాలు అందిస్తూ, ఆపద సమయంలో మేమున్నాం అనే భరోసాను కలిపిస్తూ వారి కష్టం తమ కష్టంగా భావించి సేవలు అందిస్తున్న దూబ పద్మావతి కి అంతర్జాతీ యంగా గుర్తింపు లభించింది. ఈ డాక్టరేట్ ను తనకు అందించిన డి ఐ యు ప్రతినిధులకు, డాక్టరేట్ అర్హత పొందడానికి సహకరించిన శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

